




రోడ్డెక్కిన రెసిడెన్షియల్ ఉపాధ్యాయులు

ఫ్రీడం పార్కులో నిరసన తెలుపుతున్న టీచర్లు 5

# పంటరుణం పక్కదారి..!

- వ్యవసాయ శాఖ నిబంధనలు గాలికి
- కిసాన్ క్రెడిట్‌కార్డులకు విరివిగా రుణాలు
- బ్యాంకులకు భారీగా బకాయిలు
- రికార్డుల్లో మాత్రమే అప్పులు, చెల్లింపులు
- రిజర్వు బ్యాంకు నివేదికతో వెలుగులోకి...



రాష్ట్రంలో 64 లక్షల కిసాన్ క్రెడిట్ కార్డులు



బెంగళూరు, మే 26(ఆంధ్రజ్యోతి): అన్నదాతల పంటరుణాలు పక్కదారి పట్టినట్లు రిజర్వుబ్యాంక్ నివేదికతో వెలుగులోకి వచ్చింది. దక్షిణ భారతదేశంలో అత్యధిక కిసాన్ క్రెడిట్ కార్డులు ఉన్న రాష్ట్రంగా కర్ణాటకకు పేరుంది. అయితే పంట రుణాలు తీసుకుని ఇతరత్రా వ్యవహారాలకు వినియోగిస్తున్నారనే అత్యంత దారుణమైన అంశం వెలుగులోకి వచ్చింది. ఏటా మే నెల వచ్చిందంటే చాలు పంటరుణాల కోసం రైతులు బ్యాంకులు, సహకార సంఘాల చుట్టూ తిరుగుతారు. దీనికి ప్రధాన కారణం ఇతర విధాలుగా అప్పులు చేస్తే వడ్డీ భారం అధికకావడంతో పాటు, ప్రభుత్వం అందించే రాయితీలు అందవనేది తెలిసిందే. పంటలు పెట్టే కాలంలో రైతులు భారీగానే పెట్టుబడులు పెట్టాల్సి ఉంటుంది. కాడెద్దులు లేని కారణంగా ట్రాక్టర్ల ద్వారా దుక్కులు చేసుకునేందుకు, అవసరమైన విత్తనాలు, రసాయనిక ఎరువులు సిద్ధం చేసుకోవాల్సి ఉంటుంది. రైతులందరూ ఒకేసారి పంటలు సాగు చేస్తున్న కారణంగా ఎరువులు, విత్తనాలు మార్కెట్‌లో లభించడం కూడా క్లిష్టంగానే ఉంటుంది. ఒకటి రెండు రోజులు కూడా విత్తన పనులు వాయిదా వేసుకునేందుకు వీలుండదు. దీంతో ట్రాక్టర్ల అద్దెతో పాటు విత్తనాలు, ఎరువుల ధరలు ఎక్కువైనా బ్లాక్‌లో కొనుగోలు చేయాల్సి వచ్చినా రైతులు ఎవరూ వెనుకడుగు వేయరు. ఇలా రైతులు ఏటా మే, జూన్ నెలలో పంటరుణాలు దక్కితే తీసుకుంటారు లేదంటే ఇతర విధాలుగా సర్దుబాటు చేసుకుని విత్తన పనులు ముగిస్తారు.

రాష్ట్రంలో 2024-25 ఆర్థిక సంవత్సరం గణాంకాల ప్రకారం 64లక్షల కిసాన్ క్రెడిట్ కార్డులకు రూ.77,583 కోట్ల రుణాలు మంజూరు చేశారు. 2022 ఆర్థిక సంవత్సరం నాటికి 47.37లక్షల క్రెడిట్ కార్డులు ఉండేవి. కేవలం రెండేళ్ళ వ్యవధిలోనే క్రెడిట్ కార్డులు 64లక్షలకు పెరిగాయి. క్రెడిట్‌కార్డులకు సహకార సంఘాలు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, వాణిజ్య బ్యాంకులు రుణాలు ఇచ్చాయి. రుణాల మంజూరు, చెల్లింపులు సకాలంలోనే జరిగినట్లుగా ఉన్నా రుణం ఎందుకు తీసుకున్నారనే విషయమై లబ్ధిదారులు పొందిన ప్రయోజనం గురించి జరిగిన అధ్యయన సర్వేలో భిన్నమైన సమాచారమే వచ్చింది.

## బ్యాంకులకు రూ.25.61 కోట్ల బకాయిలు



కిసాన్ క్రెడిట్‌కార్డు పథకం ద్వారా పంటరుణాలు పొందిన చిన్న, సన్నకారు రైతులు సకాలంలో చెల్లింపుల ప్రోత్సాహకానికై లక్ష రూపాయల వరకు వడ్డీ మినహాయింపు సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించింది. సకాలంలో రైతు రుణం చెల్లిస్తే బ్యాంకుకు ప్రభుత్వం వడ్డీ భరించాల్సి ఉంది. 2021-22 నుంచి 2023-24 వరకు 25.61 కోట్ల రూపాయలు బకాయి ఉంది. ఇందులో కర్ణాటక వికాస గ్రామీణ బ్యాంకుకు 9.80 కోట్లు, కర్ణాటక గ్రామీణ బ్యాంకుకు 6.34 కోట్లు, కెనరాబ్యాంకు 7.57 కోట్లు, బ్యాంక్ ఆఫ్ బరోడాకు రూ.66లక్షలు, యూనియన్ బ్యాం కు రూ.64 లక్షలు ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది. ఏళ్ల తరబడి ప్రభుత్వం వడ్డీ మొత్తాన్ని బ్యాంకులకు జమ చేయకుండా వాయిదాలు వేస్తోంది. కిసాన్ క్రెడిట్‌కార్డు ద్వారా రుణాలు పొందే లబ్ధిదారులసంఖ్య గణనీయంగా పెరిగింది. చెల్లింపులు కూడా ఆశాజనకంగా ఉన్నాయి. 51.45 లక్షల కిసాన్ క్రెడిట్‌కార్డులకు 72,440 కోట్ల రూపాయలు బకాయి ఉంది.

## దుర్వినియోగమవుతున్న క్రెడిట్ కార్డు రుణాలు..!

పశుసంవర్ధక శాఖ ద్వారా 19.81 లక్షలమంది రైతులకు 1,093 కోట్లు, మత్స్యకారులకు 21,088 మంది లబ్ధిదారులకు రూ.285 కోట్లు ఉన్నాయి. పశుసంవర్ధకశాఖ, మత్స్యశాఖ మత్స్యకారులకు పెట్టుబడిరూపంలో రుణాలు ఇస్తారు. కిసాన్‌క్రెడిట్ ద్వారా పంటలసాగుకు ప్రాధాన్యం కాగా పాడిపరిశ్రమకు అవకాశం ఉంది. అయితే బ్యాంకులు క్రెడిట్‌కార్డులు ఉన్నాయని రుణాలను మంజూరు చేసేస్తున్నారు. రైతులు క్రెడిట్‌కార్డుల రూపంలో తీసుకున్న సొమ్ము ఎందుకు ఉపయోగిస్తున్నారనే విషయంలో క్షేత్రస్థాయిలో పరిశీలన జరపడం లేదు. క్రెడిట్‌కార్డులు ఉన్నాయని వారు అడిగినవెంటనే రుణాలు మంజూరు చేస్తున్నారు కానీ అవి పంటలసాగుకోసం ఎంతమేర ఖర్చు చేస్తున్నారనేది పరిశీలించడం లేదని ఆర్‌బీఐ నిర్ధారించింది. పైగా పంటరుణాలు పొందడం, ఇటీవల కొన్నేళ్లుగా ఓ తంతుగా మారిపోయింది. ఏటా రెన్యూవల్ చేస్తేనే ప్రభుత్వ సౌకర్యాలు ఉంటాయని రెన్యువల్ చేస్తున్నారు. కొన్ని బ్యాంకుల్లో వడ్డీ మాత్రం చెల్లించి అసలును కొంతమేర హెచ్చుతక్కువలతో సర్దుబాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో లక్ష రూపాయలదాకా వడ్డీ చెల్లించాల్సిన అవసరం లేకపోవడంతో కేవలం రికార్డుల్లో మాత్రమే బదిలీలు అవుతున్నాయి. బ్యాంకు కొత్తగా చెల్లించేది ఉండదు, బ్యాంకులనుంచి రైతులు తీసుకునే అప్పు కూడా ఉండదు.

### ఆర్‌బీఐ నివేదికలోని అంశాలు

రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయాలు భిన్నమైన కోణాలలో అధ్యయనం చేసి ఓ నివేదిక రూపొందించింది. కిసాన్ క్రెడిట్ కార్డు రుణం ఇతరత్రా ప్రయోజనాలకు వాడుకోవడం, వ్యవసాయ సంబంధిత పనులకు రుణాలు, ఎక్కువమొత్తం రైతులు వారి అవసరాలకు వినియోగించుకుని రుణం పొందినసొమ్ములో కొంతమొత్తం మాత్రమే సాగుకు వినియోగిస్తున్నారు. బ్యాంకులనుంచి కూడా ఉల్లంఘన సాగుతోంది. నియమావళి, సూచనలను పాటించడం లేదు. పథకం ద్వారా అధికరుణాలను మంజూరు చేస్తున్నారు. నివేదికను తీవ్రంగా పరిగణించాలని పర్యవేక్షణ విధానాన్ని బలోపేతం చేయాలని బ్యాంకులకు ఆర్‌బీఐ సూచించింది.

# కొవిడ్‌పై ఆందోళన వద్దు..!

- జాగ్రత్తలు పాటించాల్సిందే
- పిల్లలకు జలుబు, జ్వరం ఉంటే పాఠశాలలకు పంపవద్దు
- వెంటిలేటర్లు, మందులు అందుబాటులో ఉండాలి: ప్రత్యేక సమావేశంలో సీఎం సిద్దరామయ్య



కొవిడ్‌పై సమావేశంలో సీఎం సిద్దరామయ్య

బెంగళూరు, మే 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కొవిడ్‌పై ఇప్పటికిప్పుడు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అయితే ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాల్సిందేనని సీఎం సిద్దరామయ్య స్పష్టం చేశారు. సోమవారం అధికారిక నివాసం 'కావేరి'లో ఉన్నతస్థాయి సమావేశం జరిపారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దినేశ్ గుండూరావు, వైద్యవిద్యాశాఖ మంత్రి శరణ్ ప్రకాశ్ పాటిల్, చీఫ్ సెక్రటరీ శాలిని రజనీశ్‌తోపాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం పలు సూచనలు చేశారు. ప్రస్తుతానికి కొవిడ్ విషయంలో ఆందోళన అవసరం లేదని, కానీ అవసరమైన సౌకర్యాలను సిద్ధం చేసుకోవాలన్నారు. వెంటిలేటర్‌లు, ఆక్సిజన్, మందులు అన్ని చోట్లా అందుబాటులో ఉండాలన్నారు. వయసు పైబడినవారు, గర్భిణులు, హృదయ సంబంధిత, శ్వాసకోశ సమస్యలు ఎదుర్కొనేవారు, ముందు జాగ్రత్తగా మాస్కులు ధరించాలన్నారు. వారానికి ఒకటి రెండు రోజులు సమావేశం అవ్వాలని అధికారులను ఆదేశించారు. గర్భిణులకు ఆరోగ్య సమస్యలు ఎదురైతే ఆసుపత్రులు మార్చే విధానాన్ని ఆపాలని, అన్ని ఆసుపత్రులల్లోనూ సౌకర్యాలు ఉంటాయన్నారు. జలుబు, జ్వరం ఉంటే పాఠశాలలు, కళాశాలలకు విద్యార్థులను పంపరాదని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. జనవరి నుంచి కొవిడ్ కేసులు అక్కడక్కడా వెలుగులోకి వస్తున్నాయని, మే నాల్గోవారానికి 62మందికి పాజిటివ్ నిర్ధారణ అయ్యిందన్నారు. తీవ్రత కలిగింది మాత్రమే ఒకరికేనన్నారు. బహిరంగ ప్రదేశాలలో మాస్కులు ధరించాలని సూచించారు. ఆందోళన పడకుండా అప్రమత్తంగా ఉండి ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు.



మీడియాతో మాట్లాడుతూ..

## రోడ్డు ప్రమాదంలో యువ వైద్యుడి దుర్మరణం

- డివైడర్‌ను కారు ఢీ కొనడంతో మృతిచెందిన అనంత వాసి

బంగారపేట, మే 26(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో యువ వైద్యుడు దుర్మరణం చెందారు. సోమవారం తెల్లవారుజామున సిద్దనహళ్ళి సమీపాన బెంగళూరు-చెన్నై కారిడార్‌పై ఈ ప్రమాదం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురానికి చెందిన కృష్ణ జగన్(25) తెల్లవారుజామున అనంతపురం నుంచి బెంగళూరు మీదుగా కుప్పం వెళ్తున్నారు. బంగారపేట తాలూకాలోని సిద్దనహళ్ళి సమీపాన కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. తీవ్ర గాయాలపాలైన కృష్ణ జగన్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఇతను కుప్పంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యుడిగా సేవలందిస్తున్నారు. ఆదివారం సెలవు కావడంతో అనంతపురం వెళ్లి తిరిగి సోమవారం ఆసుపత్రికి వెళ్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. అతి వేగమే ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. బంగారపేట సీఐ దయానంద్ ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకున్నారు.




నుజ్జయిన కారు

## మూడు తరాల నందవరీకులు

- అందుబాటులో 320 పేజీల పుస్తకం



రచయిత లోమడ సుబ్రహ్మణ్యం





పుస్తక ముఖచిత్రం

బెంగళూరు, మే 26(ఆంధ్రజ్యోతి): నందవరీకులు బ్రాహ్మణ ఉపకులాల్లో ఒకటి కాగా దేశవ్యాప్తంగా క్రమేపీ ప్రపంచమంతటా విస్తరించారు. కర్నూలు జిల్లా నందవరంలో ప్రముఖమైనదిగా చౌడేశ్వరిదేవి ఉపాసకులుగా, కులదైవంగా నందవరీకులు కొలుస్తుంటారు. ఇలా వేలాదిగా విస్తరించిన నందవరీకుల వివరాలను ఒక చోట చేర్చే సంకల్పించిన సిండికేట్ బ్యాంకు రిటైర్డు ఆఫీసర్ లోమడ సుబ్రమణ్యం 'మూడు తరాల నందవరీకులు' పేరిట 500కుపైగా నందవరీక కుటుంబాలలోని ఒక్కొక్కరిదీ మూడు తరాలను వివరిస్తూ 320 పేజీల పుస్తకాన్ని ప్రచురించారు. ఇందులో కుటుంబాల వివరాలే కాక నందవరీక సాహిత్యం, నందవరీకుల గురించి ప్రాశస్త్యం, చౌడేశ్వమాత నందవరంలో ఉద్భవం, నందవరీకులు రచించిన గ్రంథాలు, సాహిత్య వివరాలను పొందుపరిచారు. సాహిత్యంలో విశేషంగా కృషి చేసిన డాక్టర్ అల్లమరాజు విజయేంద్రరావు, రంగయమాత్యుని రామకృష్ణకవి, శ్రీచౌడేశ్వరి మహత్యం రచించిన కర్ణాటక వాస్తవ్యులు గుమ్మరాజు రామకవి, ధర్మవరం పామిశెట్టి వెంకటేశం వీరుడు, నందవరం చరిత్ర వ్రాసిన వైద్యం వెంకటేశ్వరాచార్యులు, గోపాలుని సుబ్బరామకవి ఇలా పూర్వకవులు మొదలుకొని నేటితరం కవుల వరకు ప్రస్తావించారు. వీరితో పాటు నందవరీకులలోని ప్రాచీనకవులు, వాగ్గేయకారులు అయిన తాళ్ళపాక అన్నమాచార్యులు, తరిగొండు వెంగమాంబ, ఆదికవి నన్నయ్య, భట్టారకుడు, అల్లసాని పెద్దన, తాళ్ళపాక చిన్నన, యుగపురుషులుగా ప్రసిద్ధిచెందిన రాయనభాస్కరమంత్రి, మహామంత్రి తిమ్మరసు వంటి అనేకమందితోపాటు నేటితరం రాజకీయాలలో పేరొందినవారు, అధికారులను కూడా పేర్కొన్నారు. ఆంధ్ర, తెలంగాణతోపాటు కర్ణాటక, తమిళనాడులలో కూడా నందవరీకులు వేలాదిగా విస్తరించిన విధానాన్ని వివరిస్తూ అనంతపురం జిల్లాలో 55, కడపజిల్లాలో 48, కర్నూలు జిల్లాలో 40, చిత్తూరు జిల్లాలో 58 చౌడేశ్వరి దేవాలయాలు గుర్తించినట్టు సుబ్రమణ్య పుస్తకంలో తెలిపారు. ఒక్క హిందూపురం మండలంలో మాత్రమే 23 ఆలయాలు ఉండడం గమనించదగ్గ విషయమన్నారు. కేవలం నందవరీక బ్రాహ్మణులేకాక తొగటవీరక్షత్రియులు కూడా చౌడేశ్వరీ ఉపాసకులుగా పేర్కొన్నారు. పుస్తకాన్ని పీడీఎఫ్‌లోనూ ఉంచినట్లు సుబ్రహ్మణ్యం 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు.

# విల..విల..!

- రాష్ట్రంలో శాంతించని వరుణుడు
- నైరుతికి ముందే... అతలాకుతలం
- తీరప్రాంత జిల్లాల్లో అస్తవ్యస్తం
- ఉత్తరకన్నడలో నిండిన కద్రా జలాశయం
- గాజనూరు డ్యాం నుంచి 2వేల క్యూసెక్కుల నీరు విడుదల
- బెళగావిలో గోడకూలి చిన్నారి మృతి



కల్వర్టు వద్ద దెబ్బతిన్న రోడ్డు



పుత్తిగె ఎరగుండి జలపాతం మధ్యలో చిక్కుకున్న పర్యాటకులు


బెంగళూరు, మే 26(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు ప్రవేశించకముందే వరుణుడి ధాటికి అతలాకుతలమవుతోంది. తీరప్రాంత జిల్లాల్లో నిరంతరంగా కురుస్తున్న వర్షాలతో జనజీవనం అస్తవ్యస్థమవుతోంది. దక్షిణకన్నడ జిల్లా కేంద్రం మంగళూరులో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఇళ్లనుంచి ప్రజలు బయటకు వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. మూడబిదరె తాలూకా పరిధిలోని పుత్తిగె ఎరగుండి జలపాతాన్ని వీక్షించేందుకు వెళ్లిన ఆరుగురు పర్యాటకులు చిక్కుకున్నారు. జలపాతంలోకి దిగినప్పుడు వరద పోటెత్తడంతో ఓ బండను ఆసరాగా చేసుకున్నారు. ప్రాణభయంతో కేకలు వేయడంతో మత్స్యకారుల బృందం వారిని రక్షించింది. బెళ్తంగడి తాలూకాలోని ముండాజె, కల్మంజె గ్రామాలలో నేత్రావతి, మృత్యుంజయ నది నీరు పొలాల్లోకి చేరింది. రెండు నదులు నిండిపోవడంతో రెండు గ్రామాల్లో వరద పరిస్థితి తీవ్రంగా తయారయ్యింది. ఫల్గుణి, సోమావతి నదులు, ప్రమాదస్థాయికి మించి ప్రవహిస్తున్నాయి. రెండు నదులమధ్య సుమారు 5కిలోమీటర్ల మేర ప్రవాహం ఉధృతంగా సాగుతోంది. తహసీల్దార్ పృథ్విసానికం ధర్మస్థళ స్నానఘట్టాన్ని పరిశీలించి భక్తులు ఎవరూ నీట దిగకుండా హెచ్చరికలు జారీ చేశారు.

### 6 జిల్లాల్లో రెడ్ అలర్ట్

శివమొగ్గ జిల్లా గాజనూరు జలాశయం భర్తీ కావడంతో 2వేల క్యూసెక్కుల నీటిని నదిలోకి వదిలారు. 6 జిల్లాల్లో రెడ్ అలర్ట్‌ను ప్రకటించారు. వీటిలో తీరప్రాంత జిల్లాలు 3 కాగా, చిక్కమగళూరు, కొడగు, శివమొగ్గ జిల్లాలు ఉన్నాయి. భారీవర్షాల కారణంగా గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. బెళగావి-గోవా జాతీయ రహదారి కల్వర్టుపై నీరు భారీగా వెళ్తుండడంతో వాహనాల రాకపోకలు నిలిపివేశారు. మలప్రభ నదికి ఇన్‌ఫ్లో పెరగడంతో పలు రోడ్లపై సంచారం లేకుండాపోయింది. బెళగావి-గోవా రహదారిపై రాకపోకలు నిలిపివేయడంతో వందలాది వాహనాలు రోడ్డుపై నిలిచిపోయాయి. ఖానాపుర తాలూకా కణకుంబి మలప్రభ ఉద్భవించే స్థానంలో నదికి అడ్డంగా నిర్మిస్తున్న వంతెన పనులు నిలిచిపోయాయి. మహారాష్ట్రలో భారీ వర్షాలు కురుస్తుండడంతో కృష్ణానదికి ఇన్‌ఫ్లో పెరిగింది. వంతెనపై రాకపోకలు ఆగిపోయాయి. పంటపొలాలు దెబ్బతిన్నాయి. కాగా భారీవర్షాలతో రాష్ట్రంలోని 14 జలాశయాలకు 12 టీఎంసీల నీరు పెరిగింది. 14 జలాశయాలలో ఈనెల 23నాటికి 251 టీఎంసీలు ఉండగా సోమవారం నాటికి 263 టీఎంసీలకు పెరిగింది. కావేరికి అనుబంధమైన 4 జలాశయాల్లో 2 టీఎంసీలు, కృష్ణ నదికి అనుబంధమైన ఆల్మట్టి, ఘటప్రభ, తుంగభద్ర జలాశయాలకు 9 టీఎంసీల నీరు పెరిగింది. లింగనమక్కితోపాటు వివిధ జలాశయాలకు 1 టీఎంసీ నీరు చేరింది.



నగరంలో కురుస్తున్న వర్షం



జలకళ సంతరించుకున్న గాజనూరు జలాశయం

### కద్రాకు జలకళ

నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించేందుకు ముందుగానే ఉత్తరకన్నడ జిల్లా కేంద్రం కారవారకు అనుబంధమైన కద్రా జలాశయం పూర్తిగా భర్తీ అయ్యింది. కద్రా జలాశయం గరిష్ఠనీటిమట్టం 35 మీటర్లు కాగా 31 మీటర్లు చేరింది. చరిత్రలో తొలిసారి అనేలా నైరుతి రుతపవనాల ప్రారంభానికి ముందే జలాశయం నిండడం సర్వత్రా సంతోషం వ్యక్తమైంది. కారవార ఎమ్మెల్యే సతీశ్‌శైల్, జిల్లా అధికారి లక్ష్మీప్రియలు వాయనం సమర్పించారు. కొడగులో వర్షం ధాటి తీవ్రంగా ఉండడంతో రెండురోజులపాటు యూనివర్సిటీకి సెలవులు ప్రకటించారు.



కద్రా జలాశయానికి వాయనం సమర్పిస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌శైల్

### బెళగావిలో గోడకూలి చిన్నారి మృతి

బెళగావి జిల్లా గోకాక్ పట్టణంలో వర్షాలకారణంగా ఓ ఇంటిగోడ కూలడంతో మూడేళ్ల చిన్నారి కృతిక మృతిచెందింది. సోమవారం ఉదయం సుమారు 7.30 గంటలకు జరిగిన ప్రమాదంలో చిన్నారి తల్లి రేష్మ, చెల్లెలు కృషి అనే చిన్నారి గాయపడ్డారు. కృతికకు బలమైన దెబ్బలు తగలడంతో అక్కడికక్కడే మృతిచెందగా, మిగిలినవారిని గోకాక్ ఆసుపత్రికి తరలించారు.

వ్యవసాయ శాఖ బదిలీల కౌన్సెలింగ్‌లో ఇష్టారాజ్యం
ఒక్కొక్కరికి ఒక్కో న్యాయం అన్న విమర్శలు
జాబితాలో ముందున్న వారికే రిక్వెస్ట్ బదిలీలు
కొందరు ప్రజాప్రతినిధుల సిఫార్సులే చెల్లుబాటు

# గందరగోళం!



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న వ్యవసాయ శాఖ ఏడీ శ్రీధర్, హాజరైన అధికారులు, ఉద్యోగులు



అనంతపురం అర్బన్, మే 26(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యోగుల బదిలీల కౌన్సెలింగ్‌లో గందరగోళం నెలకొంది. అనంతపురం జేడీఏ కార్యాలయంలో ఉమ్మడి అనంతపురం, కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాలకు సంబంధించి ఏడీఏలు, ఏఓలు, సీనియర్ అసిస్టెంట్ల బదిలీల కౌన్సెలింగ్ సోమవారం నిర్వహించారు. వ్యవసాయ శాఖ అదనపు సంచాలకుడు (ఏడీ) శ్రీధర్ నేతృత్వంలో ఆయా జిల్లాల జేడీఏలు ప్రక్రియలో పాల్గొన్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నందాకా సీనియర్ అసిస్టెంట్లు, ఏడీఏలు, మధ్యాహ్నం నుంచి రాత్రిదాకా ఏఓలకు బదిలీల కౌన్సిలింగ్ నిర్వహించారు. నాలుగు ఉమ్మడి జిల్లాల అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరు కావడంతో జేడీఏ కార్యాలయ ఆవరణలో సందడి నెలకొంది. ఒకేచోట ఐదేళ్ల సర్వీస్ పూర్తిచేసిన వారితో పాటు రిక్వెస్ట్ కింద పలువురు ఉద్యోగులు బదిలీ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించింది. ఐదేళ్లు పూర్తయిన అధికారులు, ఉద్యోగులను వారు ఇచ్చిన మూడు ఆప్షన్లలో ఒక స్థానాన్ని ఖరారు చేసినట్లు సమాచారం. రిక్వెస్ట్ కింద బదిలీ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారిలో కొందరికే న్యాయం చేసినట్లు తెలుస్తోంది. ఆన్‌లైన్ జాబితాలో ముందున్న కొందరికే రిక్వెస్ట్ బదిలీకి అంగీకరించారు. ఆ తర్వాత జాబితాలోని అధికారులు, ఉద్యోగులను నిర్దాక్షిణ్యంగా కౌన్సెలింగ్‌లో చెప్పుకునేందుకు కూడా అవకాశం ఇవ్వలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు కేడర్లలో ఐదేళ్లు పూర్తికాని స్థానాలకు ఇతర అధికారులను బదిలీ చేసేందుకు అంగీకరించినట్లు తెలిసింది. ఇదే తరహాలో దరఖాస్తు చేసుకున్న మరికొందరు అధికారుల దరఖాస్తులను పక్కనపెట్టినట్లు సమాచారం. కొందరు ప్రజాప్రతినిధుల సిఫార్సులను ఓకే చేసి.. అక్కడికక్కడే అధికారులకు ఖరారు చేసి పంపినట్లు సమాచారం. మరికొందరి సిఫార్సులను బుట్టదాఖలు చేశారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముందస్తు మేనేజ్ నేపథ్యంలోనే పలువురు అధికారులు వారు కోరుకున్న స్థానాలకు పంపకుండా ఆపేసినట్లు చర్చ సాగుతోంది. ఏడీఏలు, ఏఓలు, సీనియర్ అసిస్టెంట్ల బదిలీలు రాష్ట్రస్థాయిలో ఫైనల్ చేస్తారు. ఏడీ నేతృత్వంలోని కమిటీ సిఫార్సులనే దాదాపుగా రాష్ట్ర ఉన్నతాధికారులు ఓకే చేసే పరిస్థితి ఉంది. ఇక్కడ తమకు అన్యాయం జరిగిందని భావించిన అధికారులు, ఉద్యోగులు రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులను కలిసే అవకాశం ఉన్నా.. అక్కడికి వెళ్లేవారు తక్కువేనన్న వాదనలు వినిపిస్తున్నాయి. రిక్వెస్ట్ బదిలీల్లో అన్ని కేడర్లలో కొందరు ఉద్యోగులకు ఒక న్యాయం.. మరికొందరికి మరో విధంగా వ్యవహరించడంపై బాధిత వర్గాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. వ్యవసాయ శాఖ యూనియన్లలో ఆఫీస్ బేరర్లుగా ఉన్న అధికారులు, ఉద్యోగులకు చేదు అనుభవం ఎదురైనట్లు తెలిసింది. ఆఫీస్ బేరర్లు.. కలెక్టర్ నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంది. బదిలీల సమయానికి కలెక్టరేట్ నుంచి ప్రొసీడింగ్స్.. కమిటీకి అందకపోవడంతో తమకు ఏ స్థానం కేటాయిస్తారోనన్న సందేహాలను ఆ వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి.



## దరఖాస్తు చేయకపోయినా..

వ్యవసాయశాఖలో బదిలీకోసం దరఖాస్తు చేయనివారికి సైతం స్థాన చలనం కలుగుతోంది. ఒక స్థానాన్ని అయినవారికి కేటాయించేందుకు అక్కడున్నవారిని కదిలిస్తున్నారు. ఏమాత్రం సమాచారం ఇవ్వకుండా, వారి అంగీకారాన్ని అడగకుండా బదిలీ చేసేస్తున్నారు. ఈ జాబితాలో కేవలం రెండేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్నవారు, చార్జెస్ ఉన్నవారు కూడా ఉండటం గమనార్హం. అయినవారికి ఇవ్వాలనుకుంటే తమకు సమాచారమైనా ఇవ్వాలి కదా..? చెప్పాపెట్టకుండా ఎలా బదిలీ చేస్తారని బాధితులు నిలదీస్తున్నారు. సిఫార్సులకు ప్రాధాన్యం ఇచ్చే క్రమంలో తమను బలిపశువులను చేస్తున్నారని మండిపడుతున్నారు. ఈ తతంగానికి జేడీఏ కార్యాలయం వేదికైంది. కౌన్సెలింగ్ ప్రక్రియను సోమవారం రాత్రి తలుపులు వేసుకుని మరీ కానిచ్చేశారు. ఈ అక్రమాల వెనుక ప్రజా ప్రతినిధుల ఒత్తిళ్లు ఉన్నాయా..? లేక ఆ శాఖ ఉన్నతాధికారుల అక్రమాలు ఉన్నాయా అన్న చర్చ జరుగుతోంది.

# కార్యాలయమే ముద్దు..!

క్షేత్రస్థాయి విధులను ఇష్టపడని పీఆర్ ఇంజనీర్లు
ఉమ్మడి జిల్లాలో 40 మందే మండల ఇంజనీర్లు
వేధిస్తున్న కొరత.. అభివృద్ధి పనులకు ఇబ్బందులు
ఏడాదిగా సేదదీరుతున్న ఇన్‌చార్జి డీఈఈలు
నేడు రాయలసీమ స్థాయిలో బదిలీలకు కౌన్సెలింగ్
అనంతకు రానున్న ఈఎన్‌సీ బాలు నాయక్

అనంతపురం న్యూటౌన్, మే 26(ఆంధ్రజ్యోతి): రాయలసీమ పరిధిలో పంచాయతీరాజ్ శాఖను ఇంజనీర్ల కొరత వేధిస్తోంది. ఈ సమస్య అభివృద్ధికి ఆటంకంగా మారింది. ఈ విభాగంపై పట్టున్నవారు క్షేత్రస్థాయి స్థానాలకు వెళ్లేందుకు ఆసక్తి చూపడం లేదు. కార్యాలయ పనులకే పరిమితమౌతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. క్షేత్రస్థాయి సిబ్బంది అంటే గుర్తుకువచ్చేది మండల ఇంజనీర్లు, జూనియర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు. కోర్టు కేసుల కారణంగా వీరికి ఉద్యోగోన్నతులు కల్పించడం లేదు. దీంతో రెగ్యులర్ డీఈఈల కొరత ఏర్పడింది. సమస్య పరిష్కారం కోసం స్థానిక ఉన్నతాధికారులు వర్కింగ్ అరేంజ్‌మెంట్ కింద పలువురు జేఈఈలకు ఇన్‌చార్జి డీఈఈలుగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇన్‌చార్జి డీఈఈలు పూర్తిస్థాయిలో ఆ బాధ్యతలను నిర్వర్తించలేకున్నారు. తాము చేయలేక, తమకు సమానమైన జేఈఈలతో పనులు చేయించుకోలేక ఎక్కువ శాతం మండల ఇంజనీర్లపై ఆధారపడుతున్నారు. చాలామంది ఇన్‌చార్జి డీఈఈలు కార్యాలయాలకే పరిమితమౌతున్నారు. గత ఏడాది జరిగిన బదిలీల్లో కోరుకున్న స్థానాల్లోకి చేరిన పలువురు పనులు మానేసి సేదదీరుతున్నారని విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఐదేళ్లు ఒకేచోట పనిచేసినవారు తప్పనిసరిగా బదిలీ కావాల్సి ఉంటుంది. కానీ గత ఏడాది ఇన్‌చార్జి డీఈఈలుగా బదిలీపై వచ్చినవారికి ఈ నిబంధనతో పెద్దగా ఇబ్బంది ఉండదని అంటున్నారు.

### కదిలించడం సాధ్యమేనా..?

బదిలీల ప్రక్రియలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇంజనీర్లతో సోమవారం మధ్యాహ్నం జూమ్‌మీట్ నిర్వహించారు. మండల ఇంజనీర్లు, జేఈఈలు కార్యాలయాల్లో ఉండటానికి వీలు లేదని స్పష్టం చేశారు. ఇన్‌చార్జి డీఈఈల స్థానాలను సైతం బదిలీల షెడ్యూల్‌లో ఖాళీలుగా చూపించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. దీంతో ఏడాదిగా ఇన్‌చార్జి హోదాలో కార్యాలయాలకు పరిమితమైనవారిలో టెన్షన్ మొదలైంది. నాయకుల మద్దతు ఉన్నవారు తమ జోలికి ఎవరూ రారన్న ధీమాలో ఉన్నారు. సిఫార్సులకు తావులేకుండా ఈఎన్‌సీ బదిలీ ప్రక్రియ పూర్తి చేసే అవకాశం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో కార్యాలయాల్లో మకాం వేసిన వారిని క్షేత్రస్థాయికి పంపడం సాధ్యమేనా అనే చర్చ జరుగుతోంది.

### సిఫార్సుల కోసం..

బదిలీలలో లబ్ధి పొందేందుకు కొందరు ప్రజాప్రతినిధులను ఆశ్రయిస్తున్నారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే సిఫార్సు లేఖల కోసం క్యూ కడుతున్నారు. 'ఉమ్మడి జిల్లా సిబ్బందికి సంబంధించి అన్నీ నేను చూసుకుంటాను. మీకు ఏది కావాలో చెప్పండి. నేను మాట్లాడతాను' అని శ్రీసత్యసాయి జిల్లాలోని ఓ ఈఈ భరోసా ఇస్తున్నారని ప్రచారం జరుగుతోంది. తన అనుయాయుల కోసం కొన్ని స్థానాలను ఆయన రిజర్వు చేసుకున్నారని అంటున్నారు. ఇప్పటికే పలు విభాగాలకు సంబంధించి కొన్ని ప్రాంతాల్లో బదిలీలు పూర్తయ్యాయి. విధుల్లో చేరేముందు స్థానిక ప్రజా ప్రతినిధులను కలవడానికి వెలితే.. 'నిన్నెవరు నియమించారు..? నాకు తెలియకుండా నా నియోజకవర్గంలోకి ఎలా వస్తారు..? మీరు వద్దులే.. మా వాళ్లకి ఇప్పటికే లెటర్ ఇచ్చాం' అని అంటున్నట్లు తెలిసింది. దీంతో నానా తంటాలు పడి బదిలీ ఉత్తర్వులు తీసుకున్న వారికి భంగపాటు తప్పడం లేదని అంటున్నారు. పంచాయతీరాజ్‌లో కూడా ఇదే సీన్ రిపీట్ అయ్యే అవకాశం ఉందని అంటున్నారు.



పంచాయతీరాజ్ ఎస్ఈ కార్యాలయం

### ఇంజనీర్ల కొరత..

నిబంధనల ప్రకారం ఉమ్మడి జిల్లాలోని 63 మండలాలకు ఒక్కో మండల ఇంజనీరు చొప్పున ఉండాలి. కానీ 40 మంది మాత్రమే ఉన్నారు. మిగిలిన మండలాలకు మండల ఇంజనీర్లే లేరు. ఉన్న వారికే ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించి కాలం నెట్టుకొస్తున్నారు. దీంతో ఒక మండలం చూడాల్సిన వారు రెండు, మూడు మండలాలు చూడాల్సి వస్తోంది. ఇది విధులకు ఇబ్బందికరంగా మారింది. అభివృద్ధి పనులకు ఆటంకం ఎదురవుతోంది. ఇలా తంటాడు పడటం కంటే డీఈఈ హోదాలో ఇన్‌చార్జిగా కాలం గడపటమే మేలని చాలామంది భావిస్తున్నారని తెలిసింది. ఉన్నవారిలో కార్యాలయ డీఈఈలుగా కొందరు, క్వాలిటీ కంట్రోల్ విభాగానికి కొందరు, పీఐయూకు కొందరు వెళ్లారు. గత నెలలో ఉద్యోగ విరమణ పొందిన పీఐయూ జేఈఈ రామచంద్రారెడ్డి ఇన్‌చార్జి పీఐయూ డీఈఈగానే ఉద్యోగ విరమణ పొందారు. ఆయన స్థానంలో ప్రస్తుతం ఉన్న నారాయణస్వామి జేఈఈ నుంచే ఇన్‌చార్జి డీఈఈగా కొలువుదీరారు. క్వాలిటీ కంట్రోల్ జేఈఈగా ఉన్న కృష్ణజ్యోతి పీఆర్ సబ్ డివిజన్-2 ఇన్‌చార్జి డీఈఈగా కొలువుదీరారు. ఇలాంటివారు చాలామందే ఉన్నారన్న ప్రచారం జరుగుతోంది.

### నేడు బదిలీల కౌన్సెలింగ్..

రాయలసీమలోని నాలుగు జిల్లాల పంచాయతీరాజ్ సిబ్బందికి అనంతపురం పీఆర్ ఎస్ఈ సర్కిల్ కార్యాలయంలో ఈఎన్‌సీ బాలు నాయక్ మంగళవారం కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. ఇందులో ఐదేళ్లు పూర్తి చేసుకున్నవారికి తప్పని సరి బదిలీ తథ్యమని అంటున్నారు. అనంతపురం జిల్లాలో ఐదుగురు డీఈఈలు, శ్రీసత్యసాయి జిల్లాలో ఇద్దరు డీఈఈలు ఐదేళ్లు పూర్తి చేసుకున్నవారి జాబితాలో ఉన్నారు.



తప్పనున్న అక్రమ పనిష్మెంట్ల బెడద
సర్క్యులర్ 1/2019 పునరుద్ధరణతో విముక్తి
హర్షం వ్యక్తం చేస్తున్న ఉద్యోగ సంఘాలు

# ఆర్టీసీ ఉద్యోగులకు ఊరట

అనంతపురం కల్చరల్, మే 26(ఆంధ్రజ్యోతి): అక్రమ పనిష్మెంట్ల నుంచి విముక్తి కోసం సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్న ఆర్టీసీ ఉద్యోగులకు ఊరట లభించింది. గత వైసీపీ ప్రభుత్వం సర్క్యులర్ 1/2019ను నిర్వీర్యం చేయడంతో రాష్ట్ర మానవ వనరులు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ చొరవతో ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు ఈనెల 22న సర్క్యులర్ తిరిగి అమలులోకి తీసుకొస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆర్టీసీ ఉద్యోగుల్లో హర్షం వ్యక్తమవుతోంది. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబునాయుడు చొరవతో ఆర్టీసీ అప్పటి ఎండీ సురేంద్రబాబు సర్క్యులర్ 1/2019ను ప్రవేశపెట్టి ఆర్టీసీలో పనిచేసే ఉద్యోగులు తెలిసీ తెలియక చేసిన తప్పులకు సర్క్యులర్ మేరకే పనిష్మెంట్లు ఉండేలా చర్యలు చేపట్టారు. తర్వాత వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసింది. తర్వాత సర్క్యులర్ 1/2019ను పక్కన పెట్టేయడంతో అప్పటి నుంచే ఆర్టీసీ వర్గాల్లో అసహనం మొదలైంది. గడిచిన ఐదేళ్లలో సర్క్యులర్ అమలులో లేని కారణంగా ఉద్యోగులకు ఇష్టారాజ్యంగా పనిష్మెంట్లు విధించడంతో పాటు చాలామందిని సస్పెండ్ చేస్తూ వచ్చారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే దాదాపు 300 మందికి పైగా ఈ అక్రమ పనిష్మెంట్లకు గురయ్యారంటే సర్క్యులర్ 1/2019 అమలు చేయకపోవడంవల్ల ఆర్టీసీ ఉద్యోగులు ఎంతగా నష్టపోయారో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా ఈ సంఖ్య వేలల్లోనే ఉంటుంది. డ్రైవర్లు డ్రంకెన్ డ్రైవ్ చేసినపుడు గుర్తించినా, లేదా బస్సు ప్రమాదానికి గురైనా వారికి ఏడాది మొత్తంలో 16 పాయింట్ల వరకు పనిష్మెంట్ నుంచి మినహాయింపు ఇచ్చి, అవి దాటాకే సర్క్యులర్ మేరకు సస్పెండ్ చేసేవారు. వైసీపీ హయాంలో ఏ చిన్న తప్పు దొరికినా పెద్ద పనిష్మెంట్లు వేసేవారు. ఈ క్రమంలో అనంతపురం డిపో పరిధిలోనే ముగ్గురు డ్రైవర్లు సస్పెండ్ అయ్యారు. 2023లో తరిమెల వద్ద వినాయక చవితి ఉత్సవాల సమయంలో మద్యం మత్తులో ఓ వ్యక్తి వచ్చి ఆర్టీసీ బస్సు కింద పడడంతో ఆ ప్రమాదం విషయంలోనూ సదరు బస్సు డ్రైవర్ ప్రసాద్‌ను అధికారులు సస్పెండ్ చేశారు. ఇదే అదనుగా జిల్లా స్థాయిలో కొందరు అధికారులు చేతివాటం ప్రదర్శించిన సందర్భాలూ వెలుగులోకి వచ్చాయి. వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిన సర్క్యులర్ 1/2019ను ఎట్టకేలకు ప్రస్తుత ప్రభుత్వం తిరిగి అమలులోకి తీసుకురావడంతో.. ఇక నుంచి అక్రమ పనిష్మెంట్ల బెడద ఉండదంటూ ఆర్టీసీ ఉద్యోగులు ఊపిరి పీల్చుకుంటున్నారు.



మంత్రి లోకేశ్‌కు ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు వివరిస్తున్న జోనల్ చైర్మన్ పూల నాగరాజు (ఫైల్)

### మంత్రి లోకేశ్ చొరవ

రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి ఆర్టీసీ ఉద్యోగ సంఘాల నాయకులు సర్క్యులర్ 1/2019 అమలు కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ వచ్చారు. ఇదే అంశంపై ప్రస్తుత ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు దృష్టి సారించారు. ఈనెల 15, 16, 17వ తేదీల్లో రాష్ట్ర మానవ వనరులు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ అనంతపురం జిల్లాలో పర్యటించారు. ఆ సమయంలో పూల నాగరాజు మంత్రిని కలిసి సర్క్యులర్ అంశంతోపాటు ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు, కర్ణాటక బస్సుల్లో సీనియర్ సిటిజన్లకు రాయితీ అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన లోకేశ్ ఆర్టీసీ ఎండీ తిరుమలరావుకు సూచనలు చేశారు. ఈ క్రమంలో ఆర్టీసీ ఎండీ ఈనెల 22న సర్క్యులర్ 1/2019ను అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

### ఉద్యోగుల సంక్షేమానికి సానుకూలం



ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి మా ప్రభుత్వం ఎప్పుడూ సానుకూలంగా ఉంటోంది. ఉద్యోగుల సమస్యను మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్లగా వారం రోజుల్లోపే సర్క్యులర్ అమలుకు చర్యలు చేపట్టడం చూస్తే.. ఉద్యోగుల పట్ల ప్రస్తుత ప్రభుత్వానికి ఎంతటి సానుకూలత ఉందో అర్థం చేసుకోవచ్చు. ఉద్యోగులందరూ ఆర్టీసీ అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయాలి. అలాగే కార్గో ఆదాయం పెంచడంలోనూ చొరవ చూపాలి. -పూల నాగరాజు, ఆర్టీసీ జోనల్ చైర్మన్

### ప్రభుత్వానికి ధన్యవాదాలు



సర్క్యులర్ 1/2019తోపాటు మా సమస్యలన్నింటినీ జోనల్ చైర్మన్, కార్మిక పరిషత్ రాష్ట్ర నాయకుల ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ దృష్టికి పలుదపాలుగా తీసుకెళ్లాం. సమస్యల పరిష్కారానికి నిరసన కార్యక్రమాలు సైతం చేపట్టాం. వాటన్నింటి ఫలితంగా నేడు సర్క్యులర్ 1/2019 అమలులోకి తెచ్చిన ప్రభుత్వానికి ధన్యవాదాలు చెబుతున్నాం.

-వాసుదేవరెడ్డి, డ్రైవర్, కార్మిక పరిషత్ రీజనల్ అధ్యక్షుడు

## మార్కెటింగ్ శాఖలో బదిలీలు

### నేడు కమిషనర్ కార్యాలయంలో కౌన్సెలింగ్

అనంతపురం రూరల్, మే 26(ఆంధ్రజ్యోతి): జిల్లా మార్కెటింగ్ శాఖలో బదిలీల ప్రక్రియ మొదలయింది. మంగళవారం విజయవాడలోని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కమిషనర్ కార్యాలయంలో కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహించనున్నట్లు ఏడీ సత్యనారాయణచౌదరి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఐదేళ్లు పూర్తయిన వారు 22 మంది ఉన్నట్లు వివరించారు. ఇందులో ఇద్దరు యూడీసీలు, 11 మంది సూపర్‌వైజర్లు, ఇద్దరు ఏఎంఎస్‌లు, ఒక ఎల్‌డీసీ, ఇద్దరు బిడ్‌క్లర్క్‌లు, ఒక గ్రేడర్, ఒక అటెండర్, ఇద్దరు వాచ్‌మెన్లు ఉన్నట్లు తెలిపారు. వీరితో పాటు ఒకేచోట ఐదేళ్లు పూర్తి కానివారు కూడా బదిలీల కోసం మరో 23 మంది రిక్వెస్టు పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఆ మేరకు కౌన్సెలింగ్‌కు ఉద్యోగులు, సిబ్బంది సోమవారం రాత్రి విజయవాడకు పయనమయ్యారు.

## 92 మంది వెటర్నరీ సిబ్బందికి కౌన్సెలింగ్

అనంతపురం అర్బన్, మే 26(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలో పశుసంవర్ధక శాఖలో పనిచేస్తున్న 92 మంది సిబ్బందికి సోమవారం స్థానిక జేడీ కార్యాలయంలో బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల జేడీలు వెంకటస్వామి, శుభదాస్.. ఆఫీస్ సబార్డినేట్లు, వెటర్నరీ అసిస్టెంట్లు, డ్రైవర్లకు ఆప్షన్ల మేరకు కౌన్సెలింగ్ నిర్వహించి, స్థానాలు ఖరారు చేశారు. వెటర్నరీ డాక్టర్లు, లైవ్‌స్టాక్ అసిస్టెంట్లు, జూనియర్, సీనియర్ వెటర్నరీ ఆఫీసర్లు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు, ఏడీలు, డీడీల దరఖాస్తులను పరిశీలించి, రాష్ట్ర ఉన్నతాధికారులకు పంపినట్లు జేడీ వెంకటస్వామి పేర్కొన్నారు.

## నేడు గ్రేడ్-2 హెచ్‌ఎం ప్రమోషన్లకు వెరిఫికేషన్

అనంతపురం విద్య, మే 26(ఆంధ్రజ్యోతి): జిల్లాలో గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయుల ప్రమోషన్లకు సీనియారిటీ జాబితాలోని పీఎస్ హెచ్‌ఎంలు, స్కూల్ అసిస్టెంట్ల సర్టిఫికెట్ల పరిశీలన నిర్వహించనున్నట్లు డీఈఓ ప్రసాద్‌బాబు సోమవారం ప్రకటనలో తెలిపారు. ప్రమోషన్ల కోసం టీచర్ల ప్రొవిజినల్ సీనియారిటీ జాబితాను అనంతపురం డీఈఓ బ్లాగ్‌స్పాట్‌లో అందుబాటులో ఉంచామన్నారు. జాబితాలోని ప్రైమరీ హెచ్‌ఎంలు, స్కూల్ అసిస్టెంట్లు తమ ఒరిజినల్ విద్యార్హత సర్టిఫికెట్లు, ఎస్సీ ఉపాధ్యాయులు కుల ధ్రువీకరణ పత్రాలు, పీహెచ్ టీచర్లు ఒరిజినల్ పత్రాలతోపాటు మెడికల్ బోర్డు సర్టిఫికెట్లు, ఎస్‌ఆర్ బుక్స్‌తో రావాలన్నారు. అనంతపురం నగరంలోని శారదా మున్సిపల్ హైస్కూల్‌లో ఉదయం 10 గంటలకు హాజరుకావాలని ఆయన సూచించారు.

## విద్యాశాఖలో 11 బృందాల ఏర్పాటు

- బదిలీలు, ప్రమోషన్ల కోసం నియామకం
- సభ్యులుగా ఏడీలు, సూపరింటెండెంట్లు, ఎంఈఓలు
- ఒక్కో టీంకు 4 నుంచి 8 మండలాల బాధ్యతలు

అనంతపురం విద్య, మే 26(ఆంధ్రజ్యోతి): బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు ఉమ్మడి అనంతపురం జిల్లా విద్యాశాఖాధికారులతో 11 బృందాలను నియమించారు. ఏడీలు, సూపరింటెండెంట్లు, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, ఇతర రెండు జిల్లాల విద్యాశాఖ క్లరికల్ స్టాఫ్‌తో కలిపి 11 టీమ్స్ ఏర్పాటు చేశారు. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల ఏడీలు, సూపరింటెండెంట్లు, ఎంఈఓలు, ఐటీ సెల్ సిబ్బంది, టెక్నికల్ స్టాఫ్ సభ్యులుగా ఉంటారు. ఒక్కో బృందానికి 4 నుంచి 8 మండలాల వరకూ కేటాయించారు. బదిలీలు, ప్రమోషన్లు, స్కూళ్ల పునర్విభజన, హేతుబద్ధీకరణపై ఉపాధ్యాయుల నుంచీ వచ్చే అభ్యంతరాలు, వినతులు స్వీకరిస్తారు. 63 మండలాలను 11 కౌంటర్లుగా విభజించారు. ప్రత్యేకంగా కేటాయించిన కౌంటర్లలో సంబంధిత మండలాల టీచర్లు తమకు ఎదురయ్యే సాంకేతిక, ఇతర సర్వీస్ సమస్యలు, వినతులను కౌంటర్ ఇన్‌చార్జిలు, ఇతర ఎంఈఓలు, టెక్నికల్ పర్సన్ల దృష్టికి తీసుకెళ్లేలా అనంతపురం డీఈఓ ప్రసాద్‌బాబు బృందాలను నియమించారు.

| టీం | మండలాలు | కౌంటర్ ఇన్‌చార్జిలు | అలాటెడ్ పర్సన్స్ | టెక్నికల్ సిబ్బంది |
|---|---|---|---|---|
| 1 | అనంతపురం, ఆత్మకూరు, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం | క్రిష్ణయ్య (ఏడీ), ఆదినారాయణ (సూపరింటెండెంట్) | హరికృష్ణ (ఎంఈఓ-2), అనిల్ (క్లర్క్) | మారుతి (ఎస్‌జీటీ) |
| 2. | కూడేరు, నార్పల, పెద్దపప్పూరు, శింగనమల, రాప్తాడు, పుట్లూరు | క్రిష్ణయ్య(ఏడీ), సరళ (సూపరింటెండెంట్) | నారపరెడ్డి(ఎంఈఓ-2), మారుతీసుధాకర్ (ఎస్ఏ) | మారుతి (ఎస్‌జీటీ) |
| 3. | తాడిపత్రి, యల్లనూరు, గుత్తి, గుంతకల్లు | క్రిష్ణయ్య(ఏడీ) ఆదినారాయణ (సూపరింటెండెంట్) | మదన్(ఎంఈఓ-2), షబీనా, హరిక్రిష్ణ (ఆఫీస్ స్టాఫ్) | మంజునాథ్ (ఏపీఓ) |
| 4. | పెద్దవడుగూరు, ఉరవకొండ, విడపనకల్లు, యాడికి, వజ్రకరూరు | క్రిష్ణయ్య(ఏడీ) శాంతకుమారి (సూపరింటెండెంట్) | సాయిక్రిష్ణ(ఎంఈఓ-2), జిలాన్, రాజేష్ (ఆఫీస్ స్టాఫ్) వెంకటరమణ(ఎంఈఓ-2), చంద్రకాంత్, హనుమంతు | మంజునాథ్ (ఏపీఓ) గురుమునిక్రిష్ణ |
| 5. | బెలుగుప్ప, బొమ్మనహాల్, డీ హీరేహాళ్ బ్రహ్మసముద్రం, గుమ్మఘట్ట, కళ్యాణదుర్గం | క్రిష్ణయ్య (ఏడీ) ఆదినారాయణ (సూపరింటెండెంట్) | | |
| 6. | కంబదూరు, కణేకల్లు, కుందుర్పి, రాయదుర్గం, శెట్టూరు | క్రిష్ణయ్య(ఏడీ) సరళ (సూపరింటెండెంట్) | మోహన్‌బాబు(ఎంఈఓ-2), గాయత్రి, రామ్మోహన్ | గురుమునిక్రిష్ణ |
| 7. | బత్తలపల్లి, సీకేపల్లి, ధర్మవరం కనగానపల్లి, ముదిగుబ్బ, రామగిరి తాడిమర్రి | శ్రీనివాసరావు (ఏడీ) కామరాజ్ (సూపరింటెండెంట్) | ప్రసన్నకుమార్(ఎంఈఓ-2), సురేష్‌కుమార్, సాయినాథ్ | మస్తాన్ ఖాన్ |
| 8. | అమడగూరు, గాండ్లపెంట, కదిరి నల్లచెరువు, తలుపుల | శ్రీనివాసరావు(ఏడీ) పురుషోత్తం (సూపరింటెండెంట్) | నరేంద్ర(హెచ్‌ఎం), శ్యాంకుమా ర్, ఆరిఫ్ | మస్తాన్ ఖాన్ |
| 9. | అగళి, అమరాపురం, చిలమత్తూరు గుడిబండ | శ్రీనివాసరావు (ఏడీ) కామరాజ్(సూపరింటెండెంట్) | వెంకటేశులు(ఎంఈఓ-2), చక్రధర్, శివకుమారి | చంద్రమోహన్, ఏఎస్ఓ |
| 10. | లేపాక్షి, మడకశిర, పరిగి, రొద్దం పెనుకొండ | శ్రీనివాసరావు (ఏడీ) పురుషోత్తం (సూపరింటెండెంట్) | సుధాకర్ (ఎంఈఓ-2), జయరాం (ఏపీఓ), లోకేశ్ | చంద్రమోహన్, ఏఎస్ఓ |
| 11. | రొళ్ల, సోమందేపల్లి, గోరంట్ల బుక్కపట్నం, కొత్తచెరువు, ఓడీసీ నల్లమాడ, పుట్టపర్తి | శ్రీనివాసరావు (ఏడీ) పురుషోత్తం (సూపరింటెండెంట్) | శ్రీదేవి (ఎంఈఓ-2), నాగరాజు (క్లర్క్) | ప్రకాష్‌రెడ్డి (ఎస్‌జీటీ) |

## నేటి ప్రముఖులు

పోర్ట్రైట్ ఆర్టిస్ట్ కే.శే. శంకరనారాయణ కాంప్...

### కందుకూరి వీరేశలింగం పంతులు (వర్ధంతి)




ఆధునికాంధ్ర సమాజ పితా మహగా కీర్తి గడించిన కందుకూరి వీరేశలింగం పంతులు 1848 ఏప్రిల్ 16న తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో జన్మించారు. సంఘ సంస్కర్తగా, రచయితగా తెలుగు జాతికి నవయుగ వైతాళికుడు అని పేరొందారు. స్త్రీ విద్యకోసం ఉద్యమించి, ప్రచారం చేయడమే కాక బాలికల కోసం పాఠశాలను స్థాపించారు. ఆంధ్రదేశంలో బ్రహ్మసమాజం స్థాపించారు. యువజన సంఘాల స్థాపన ఆయనతోనే మొదలైంది. సమాజసేవకోసం హితకారిణి అనే సంస్థను స్థాపించి తన యావదాస్తిని ఇచ్చారు. తెలుగు పండితుడిగా పనిచేసిన ఆయన 130కుపైగా గ్రంథాలు రాశారు. ఆధునిక తెలుగు నాటకరంగంలో తొలి నాటకకర్త, దర్శకుడు. రావు బహద్దూరు బిరుదు పొందిన ఆయన 1919 మే 27న కన్నుమూశారు.

### జవహర్‌లాల్ నెహ్రూ (వర్ధంతి)



'భారతరత్న' గ్రహీత దేశ తొలి ప్రధాని, స్వాతంత్ర్య పోరాట నేత, చాచా నెహ్రూగా పేరొందిన జవహర్‌లాల్ నెహ్రూ 1889 నవంబరు 14న అలహాబాద్‌లో కశ్మీరీ పండితుల కుటుంబంలో జన్మించారు. రచయిత, పండితుడు, చరిత్రకారుడు కూడా. స్వాతంత్ర్యం పొందినప్పటి నుంచి కన్నుమూసేవరకు ప్రధానిగా కొనసాగారు. దేశ రాజకీయాలలో శక్తివంతమైన నెహ్రూ-గాంధీ కుటుంబానికి ఈయనే మూల పురుషుడు. ప్రధానిగా దేశ సమగ్ర అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ఆయనది. కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాలలో కొనసాగారు. 1964 మే 27న కన్నుమూశారు.

### స్వామి హరిహరానందగిరి (జయంతి)




హరిహరానందగిరి 1907 మే 27న పశ్చిమబెంగాల్ రాష్ట్రం నడియా జిల్లా హబీబ్‌పూర్ ప్రాంతంలో జన్మించారు. అసలుపేరు రబీంద్రనాథ్ భట్టాచార్య. స్వామి యుక్తేశ్వరగిరికి భక్తుడు. ఆయన నుంచి క్రియా యోగాను నేర్చుకుని యోగి, గురుగా పేరొందారు. క్రియా యోగా కేంద్రాలను దేశంతోపాటు యూరప్, నార్త్ అండ్ సౌత్ అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిల్యాండ్‌లలో విస్తృతం చేశారు. పలు భాషలపై పట్టు సాధించి వేదాలు, ఉపనిషత్తులను, పతంజలి యోగ సూత్రాలతోపాటు బైబిల్, ఖురాన్‌లను అధ్యయనం చేశారు. 2002 డిసెంబరు 3న కన్నుమూశారు.

### ఓఎన్‌వీ కురుప్ (జయంతి)



మళయాళ కవి, రచయిత ఓఎన్‌వీ కురుప్ 1931 మే 27న జన్మించారు. సాహిత్యంలో 2007 లో జ్ఞానపీఠ పురస్కారం అందుకున్నారు. 232 సినిమాలకు వెయ్యికి పైగా పాటలు రాశారు. ఆయన సేవలకు పద్మశ్రీ, పద్మవిభూషణ్ పురస్కారాలు, గౌరవ డాక్టరేట్, ఒక జాతీయ అవార్డు, 14 రాష్ట్ర అవార్డులు వచ్చాయి. 2016 ఫిబ్రవరి 13న కన్నుమూశారు.

### విజయేంద్ర ప్రసాద్ (పుట్టినరోజు)



విజయేంద్రప్రసాద్‌గా పేరొందిన తెలుగు సినీ రచయిత పూర్తి పేరు కోడూరి వెంకట విజయేంద్రప్రసాద్ 1942 మే 27న జన్మించారు. తెలుగు, హిందీ సినిమాలకు దర్శకత్వం వహించారు. 25కు సినిమాలకు స్క్రీన్‌ప్లే వహించారు. బాహుబలి, భజరంగి భాయిజాన్, ది క్వీన్ ఆఫ్ ఝాన్సీ వంటివి ఎంతో పేరొందాయి. ప్రముఖ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి ఆయన కుమారుడే. 2022 లో రాజ్యసభకు నామినేట్ అయ్యారు. నంది అవార్డులు, ఫిల్మ్‌ఫేర్ అవార్డులు అందుకున్నారు.

### రవి శాస్త్రి (పుట్టినరోజు)



రవిశంకర్ జయద్రిత శాస్త్రి 1962 మే 27న ముంబైలో జన్మించారు. ఇండియన్ క్రికెట్ జాతీయ జట్టుకు ప్రధాన కోచ్‌గా వ్యవహరించారు. 80, 90 దశకాలలో క్రికెట్‌లో పలు వన్డేలు, టెస్ట్ మ్యాచ్‌లు ఆడారు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో ఒక ఓవర్‌లో ఆరు సిక్స్‌లు కొట్టిన ఘనత ఉంది. 31వ యేట మోకాలినొప్పితో క్రీడకు త్వరగా గుడ్‌బై చెప్పారు. అయితే కామెంటేటర్‌గా, జట్టు డైరెక్టర్‌గా కొనసాగారు. సీకే నాయుడు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందుకున్నారు.

## సుపారీ ద్వారా భర్త హత్య

● భార్యతో పాటు ప్రియుడి అరెస్టు

బెంగళూరు, మే 26 (ఆంధ్రజ్యోతి): ప్రేమ వివాహం చేసుకుని ఇద్దరి పిల్లలు కలిగాక మరో వ్యక్తితో సన్నిహితంగా మారి ఏకంగా భర్తను హత్య చేయించిన భార్య ఉదంతం చిక్కమగళూరు జిల్లాలో వెలుగులోకి వచ్చింది. జిల్లాలోని ఎన్‌ఆర్‌పుర తాలూకా కరగుందలో సుదర్శన్ (35)ను సుపారీ ఇచ్చి భార్య కమల హత్య చేయించినట్టు పోలీసులు గుర్తించారు. కమలకు ఇటీవల శివరాజ్ అనే వ్యక్తితో సన్నిహితం ఏర్పడింది. వీరి వివాహేతర సంబంధానికి భర్త అడ్డుగా ఉన్నాడని భావించి హతమార్చాలని నిర్ధారించుకున్నారు. సుదర్శన్‌కు మిత్రులు విందుకు తీసుకెళ్లారు. మద్యంలో నిద్రమాత్రలు కలిపి తాగించారు. ఆ తర్వాత గొంతు నులిమి హత్య చేశారు. కరగుంద బస్టాండ్‌లో మృతదేహాన్ని వదిలిపెట్టి వెళ్లిపోయారు. ఈమేరకు కమల ఎన్‌ఆర్‌పుర పోలీసులకు ఫిర్యాదు చేశారు. భర్త సుదర్శన్‌ను ఎవరో హత్య చేశారన్నారు. మాకు ఎవరితోనూ గొడవలు లేవని, ఎందుకు జరిగిందో తెలియదంటూ నమ్మించే ప్రయత్నం చేశారు. పోలీసులు విభిన్న కోణాలలో దర్యాప్తు చేపట్టారు. తొలుత నాకెటువంటి సంబంధాలు లేవని దాటవేసే ప్రయత్నం చేశారు. అయితే ఆమె ప్రియుడు శివరాజ్‌ను అదుపులోకి తీసుకుని విచారించడంతో భిన్నమైన అభిప్రాయాలు తెలిపిన మేరకు ఎన్‌ఆర్‌పుర పోలీసులు తమదైన శైలిలో విచారించగా నేరం అంగీకరించారు. కమల, శివరాజ్‌తో పాటు అతడి స్నేహితులను సోమవారం అరెస్టు చేశారు.

# ఫెయిలైనంత మాత్రాన నిరాశ వద్దు



ఉపాధ్యాయులకు సన్మానం, విద్యార్థులు

దొమ్మసంద్ర, మే 26(ఆంధ్రజ్యోతి): ఎస్ఎస్ఎల్‌సీ పరీక్షల్లో ఒకటి రెండు సబ్జెక్టులలో ఫెయిల్ అయినంతమాత్రాన నిరుత్సాహం చెందరాదని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. ప్రతి విద్యార్థికి పదోతరగతి టర్నింగ్‌పాయింట్ లాంటిదన్నారు. ఏడాది విద్యాసంవత్సరం వృథా కాకుండా సప్లిమెంటరీ పరీక్షలు రాసే అవకాశం ఉండడంతో బాగా చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. ఆనేకల్ పట్టణంలో సప్లిమెంటరీ విద్యార్థులకోసం 20 రోజులపాటు లాజలాంచన విద్యాసంస్థ ఉచితంగా తరగతులు నిర్వహించగా వందమందికిపైగా పాల్గొన్నారు. ప్రతిరోజూ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో సలహా, సూచనలు ఇచ్చారు. సోమవారం శిబిరం ముగింపు సమావేశంలో పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. తలగరహళ్లి గణేశ్ మాట్లాడుతూ ఎస్ఎస్ఎల్‌సీ పాస్ అయినవారికి పలు కాలేజీలలో అడ్మిషన్లకు అవకాశం ఉందన్నారు. 20రోజులపాటు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను ఆత్మీయంగా సత్కరించారు. తిమ్మరాయస్వామి స్కూల్ రిటైర్డు టీచర్ శ్రీనివాస్, సరస్వతి విద్యామందిర ప్రధానోపాధ్యాయులు భాగ్య శ్రీనివాస్, లలిత, పద్మ, ప్రవీణ్, సోమశేఖర్, రాధికా, రాబిన్సన్, విద్యాసంస్థ జిగణి విభాగం అధ్యక్షుడు తలగరహళ్లి గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టాపర్‌కు సన్మానం

చింతామణి, మే 26(ఆంధ్రజ్యోతి): ఎస్ఎస్ఎల్‌సీ ఫలితాల్లో రీవాల్యుయేషన్‌లో 625కు 625 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ఫస్ట్‌ర్యాంకర్‌గా నిలిచిన అమారకౌసర్‌ను బీఈఓ ఉమాదేవి సత్కరించారు. అంజని లేఅవుట్‌లోనిరాయల్ స్కూల్ విద్యార్థి టాపర్‌గా నిలవడంపై సోమవారం ఏర్పాటైన సమావేశంలో పలువురు అభినందించారు. అమారకౌసర్ మాట్లాడుతూ 125కు 122 మార్కులు రాగా రీ వాల్యుయేషన్ చేయించగా మూడు మార్కులు పెరిగి 125 వచ్చాయన్నారు. బీఈఓ మాట్లాడుతూ చింతామణి కీర్తి ఇనుమడించారని అభినందించారు. రాయల్‌స్కూల్ పాలకమండలి అధ్యక్షులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రాష్ట్ర ఫస్ట్‌ర్యాంకర్ అమార కౌసర్‌ను సత్కరిస్తున్న బీఈఓ ఉమాదేవి

## డిమాండ్ల సాధనకు ఉద్యోగుల నిరసన

బెంగళూరు, మే 26(ఆంధ్రజ్యోతి): గ్రంథాలయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఫ్రీడంపార్కులో నిరసన తెలిపారు. గ్రామపంచాయతీ గ్రంథాలయాల ఉద్యోగులు పాల్గొన్నారు. ఏళ్ల తరబడి వేతనాలు పెరగడం లేదని, నెలవారీ జీతాలు సక్రమంగా రావడం లేదన్నారు. వెంటనే ప్రభుత్వం చొరవ చూపి గ్రంథాలయాలలో పనిచేసే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. వివిధ డిమాండ్ల సాధనకై ఉద్యోగులు నిరసన తెలిపారు. ప్లకార్డులు ప్రదర్శించారు. పెద్దసంఖ్యలో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.



ఫ్రీడంపార్కులో లైబ్రేరియన్ల నిరసన

# సీఈటీ ఫలితాల్లో నారాయణ ప్రభంజనం

బెంగళూరు, మే 26(ఆంధ్రజ్యోతి): పరీక్షలు ఏవైనా నారాయణ విద్యాసంస్థ తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్న తరహాలోనే కర్ణాటక కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (కే-సెట్) నారాయణ విద్యార్థులు తిరుగులేని ర్యాంకులు సాధించారు. వృత్తి విద్యా కోర్సులలో ప్రవేశానికై రాష్ట్రంలో నిర్వహించిన సీఈటీలో నారాయణ విద్యార్థులు స్టేట్ ఫస్ట్‌ర్యాంకులు 3, మూడోర్యాంకులు 2, నాల్గో ర్యాంకులు 2, ఐదో ర్యాంకులు 2తోపాటు పదిలోపు ర్యాంకులు 16మంది విద్యార్థులు సాధించారు. హరీశ్ రాజ్ డివి అనే విద్యార్థి వెటర్నరీ, నర్సింగ్, బీఎన్‌వైఎస్ విభాగాలలో ఫస్ట్‌ర్యాంకులు సాధించినట్టు నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్‌లు డాక్టర్ పి సింధూర నారాయణ, పి శరణిలు ప్రకటించారు. సోమవారం ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను వారు ప్రత్యేకంగా అభినందించారు. నారాయణ విద్యార్థులు టాప్‌ర్యాంకులు సాధించారు. వెటర్నరీ, నర్సింగ్ రెండింటిలోనూ 1, 8, 10 ర్యాంకులను, బిఎన్‌వైఎస్‌లో 1, 5, 7 ర్యాంకులను, డి-ఫార్మా, బి-ఫార్మాలలో 3, 4 ర్యాంకులను, ఇంజనీరింగ్‌లో 5, 9 ర్యాంకులను, అగ్రికల్చర్‌లో 6వ ర్యాంకును దక్కించుకున్నారన్నారు. ఈ సందర్భంగా సింధూర నారాయణ మీడియాతో మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటకలోనూ నారాయణ విజయప్రస్థానం నిరంతరమన్నారు. కొన్నేళ్లుగా సీఈటీ ఫలితాలలో స్టేట్ టాప్‌ర్యాంకులను దక్కించుకుని రికార్డు కొనసాగిస్తున్నామన్నారు. నారాయణ విద్యాసంస్థలలో బలమైన పరీక్ష, కేంద్రీకృత విధానం, విద్యామార్గదర్శకత్వం, ఎర్రర్ అనాలసిస్ పోటీల్లో విద్యార్థులు విజయాలను సాధించడంలో కీలకపాత్ర పోషించాయన్నారు. పీయూ, జేఈఈ మెయిన్ అండ్ అడ్వాన్స్, కామెడ్-కె పరీక్షల్లోనూ అద్భుతమైన ఫలితాలు సాధించారన్నారు. పి శరణి మాట్లాడుతూ నారాయణ సంస్థ అగ్రశ్రేణి ర్యాంకులలో స్థిరంగా ఉండడానికి నిర్మాణాత్మక విద్యా ప్రణాళిక, నిరంతర పనితీరు పర్యవేక్షణ వంటివి కారణమన్నారు. నీట్‌లోనూ ఉత్తమ ర్యాంకులు దక్కనున్నాయన్నారు. కర్ణాటకలో విశ్వసనీయ సంస్థలలో ఒకటిగా నారాయణ కొనసాగుతోందన్నారు. విద్యాసంస్థల ఈడీ కే పునీత్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.



హరీశ్‌రాజ్

## అయ్యప్పస్వామి ఆలయంలో విశేష పూజలు

శిడ్లఘట్ట, మే 26(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో విశేషపూజలు, సంప్రదాయ అయ్యప్పస్వామి భజనలు నిర్వహించారు. ఆలయంలోని మూలవిరాట్టుకు అభిషేకం, అలంకరణల అనంతరం భజనలు కొనసాగాయి. మయూర సర్కిల్ మునిరాజు, ఆయన కుటుంబీకుల ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. సాయంత్రం 6 నుంచి 9వరకు అయ్యప్పస్వామి భజనల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అన్నదాసోహం నిర్వహించారు.



భజనలో పాల్గొన్న భక్తబృందం



పరీక్షాకేంద్రంవద్ద విద్యార్థులు

## ఎస్ఎస్ఎల్‌సీ సప్లిమెంటరీ ప్రారంభం

విజయపుర, మే 26(ఆంధ్రజ్యోతి): దేవనహళ్లి తాలూకా విజయపుర పీయూ కళాశాలలో ఎస్ఎస్ఎల్‌సీ సప్లిమెంటరీ రెండో విడత పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు కన్నడ సబ్జెక్టులో 217మందికిగా 191మంది హాజరై పరీక్షలు రాశారు. విజయపుర హోబళి, చన్నరాయపట్టణ హోబళి పరిధిలో 25 హైస్కూళ్ళ విద్యార్థులు పాల్గొన్నారు. పరీక్షాకేంద్రం వద్ద సందడి నెలకొంది. పరీక్షాకేంద్రం ముఖ్యులు వెంకటేశ్ మాట్లాడుతూ ఏప్రిల్‌లో జరిగిన పరీక్షల్లో ఫెయిల్ అయినవారికి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

## వైభవంగా పార్వతీ కల్యాణం

ముళబాగిలు, మే 26(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శివకేశవనగర్‌లో పురాణ ప్రసిద్ధమైన ఉద్భవ శివలింగేశ్వరస్వామి ఆలయంలో 17వ వార్షిక పార్వతీ కల్యాణోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. మూలవిరాట్టుకు పంచామృతాభిషేకం, విశేషపుష్పాలంకరణ అనంతరం పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవం జరిగింది. ఆలయాన్ని తోరణాలతో ముస్తాబు చేశారు. సమాజసేవకుడు శాంభయ్య ప్రాయోజకత్వంలో అన్న సంతర్పణ నిర్వహించారు. అర్చకుడు అనంతశాస్త్రి, సత్యనారాయణశాస్త్రి నేతృత్వంలో పూజాకైంకర్యాలు సాగాయి. ఆలయ కమిటీ అధ్యక్షుడు రవికుమార్, గౌరవాధ్యక్షుడు కావేరి నారాయణప్ప, కోశాధికారి సీవీ గోపాల్, ఉపాధ్యక్షుడు సంపంగిరామయ్య, కార్యదర్శి నాగరాజాచారి, వినాయకసేవా సమితి అధ్యక్షుడు వీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



శివపార్వతుల ఉత్సవమూర్తులు

## వృద్ధుల్లో పెరుగుతున్న బ్లడ్ క్యాన్సర్

బెంగళూరు, మే 26(ఆంధ్రజ్యోతి): దేశంలో వృద్ధులసంఖ్య పెరుగుతోందని ఎక్కువమంది వివిధ జబ్బులతో బాధపడుతున్నారని అందులో బ్లడ్‌క్యాన్సర్ కూడా ఉందని ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణుడు రాధాశ్యామ్ నాయక్ విచారం వ్యక్తం చేశారు. ప్రపంచ రక్తక్యాన్సర్ డేను పురస్కరించుకుని సోమవారం వర్చువల్ రూపంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ మైలో డిస్ప్లాస్టిక్ సిండ్రోమ్ (ఎండీఎస్) అనే ముందస్తు లుకేమియా కేసులు పెరుగుతున్నాయన్నారు. రక్తహీనత, ఎముకల మజ్జ, వైరస్‌లు, రక్తస్రావం వంటి లక్షణాలు ఎండీఎస్ ద్వారా పెరుగుతున్నాయన్నారు. 70ఏళ్లు పైబడినవారిలో బ్లడ్‌క్యాన్సర్ పెరుగుతోందన్నారు. కీమోథెరపీతో పాటు హార్మోన్ తదితర చికిత్సలతో మరింతకాలం జీవనం సాగించవచ్చునన్నారు. ముందస్తుగా క్యాన్సర్‌ను గుర్తించడం ద్వారా తీవ్ర పరిణామాలకు ఎదురు కాకుండా కాపాడుకోవచ్చునన్నారు. దేశంలో ఏటా 70-80వేలమంది మృత్యువాత చెందుతున్నారన్నారు.

## నమ్మ ఆర్ట్ బెంగళూరుకు శ్రీకారం



ప్రదర్శనను ప్రారంభిస్తున్న బీఎల్ శంకర్ తదితరులు

బెంగళూరు, మే 26(ఆంధ్రజ్యోతి): చిత్రకళాపరిషత్, పర్యాటకశాఖలు సంయుక్తంగా నమ్మ బెంగళూరు ఆర్ట్ జాతీయ కళాఉత్సవను లాంఛనంగా ప్రారంభించారు. సోమవారం చిత్రకళాపరిషత్ అధ్యక్షులు బిఎల్ శంకర్ ప్రముఖ కళాకారులతో కలసి ప్రదర్శనలు ప్రారంభించారు. జూన్ 1వరకు ప్రదర్శనలు కొనసాగుతాయని ప్రదర్శించారు.

## ఈత పోటీల్లో రాణించిన విద్యార్థులు

శిడ్లఘట్ట, మే 26(ఆంధ్రజ్యోతి): గౌరి బిదనూరులో జిల్లాస్థాయి ఈత పోటీల్లో శిడ్లఘట్టకు చెందిన జైభారత్ స్విమ్మింగ్ అసోసియేషన్ విద్యార్థులు సత్తా చాటారు. వివిధ విభాగాలలో పోటీలు జరిగాయి. వివిధ విభాగాలలో మోహన్, మోహిత్, తన్మయ్, వినాయక్, చిరస్‌రాజ్, చరణ్ రాణించారు. సత్తా చాటుకున్న విద్యార్థులను టీచర్ అరుణ్‌కుమార్ ప్రత్యేకంగా ప్రశంసించారు.

## రోడ్డెక్కిన రెసిడెన్షియల్ ఉపాధ్యాయులు

బెంగళూరు, మే 26(ఆంధ్రజ్యోతి): రెసిడెన్షియల్ స్కూళ్లలో పనిచేసే ఉపాధ్యాయులు, సిబ్బంది సమస్యల పట్ల ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని రోడ్డెక్కారు. సోమవారం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన ఉపాధ్యాయులు నగరంలో ఫ్రీడంపార్కు దాకా ర్యాలీ చేసి నిరసన తెలిపారు. రెసిడెన్షియల్ స్కూళ్లకోసం డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని, లేదా ఎస్సీ, ఎస్టీ, బీసీ రెసిడెన్షియల్ స్కూళ్ల సిబ్బందిని సంబంధితశాఖలకు అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. నగదురహిత జ్యోతి సంజీవిని అమలు చేయాలని, 10శాతం టీఏ, హెచ్‌ఆర్ఏను భత్యం నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూడు రోజులపాటు నిరసన తెల్పుతామని లేనిపక్షంలో అంచెలంచెలుగా పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రెసిడెన్షియల్ స్కూల్స్ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి నటరాజ్ తదితరులు మాట్లాడారు.

## స్నేహితులే కడతేర్చారు..!

● కత్తితో పొడిచి హత్య



ఆరీఫ్ (ఫైల్)

రాయచూరు, మే 26(ఆంధ్రజ్యోతి): కొన్నేళ్ల పాటు కలిసిమెలిసి తిరిగిన స్నేహితులే ఆ యువకుడి పాలిట యమకింకరులైయ్యారు. నగరంలోని మాణిక్ నగర్‌కు చెందిన షేక్ మహ్మద్ ఆరీఫ్(36) తన మిత్రులు మహ్మద్ గౌస్, ఎండీ ముజాహిద్‌ల చేతులోల్లో హత్యకు గురైయ్యాడు. ఆదివారం రాత్రి జరిగిన ఈ ఘటన నగరంలో కలకలంగా మారింది. మాణిక్ నగర్ సమీపంలో షేక్ మహ్మద్ ఆరీఫ్‌తో రాత్రి వేళ గొడవ పడిన మహ్మద్ గౌస్, ఎండీ ముజాహిద్ చాకుతో పొడవడంతో ఆరీఫ్ అక్కడికక్కడే మృత్యువాతపడ్డాడు. విషయం తెలుసుకున్న నేతాజీ నగర్ పోలీసులు సంఘటన స్థళాన్ని పరిశీలించి నిందితులిద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ఇటీవల స్థానిక జాకిర్ హుసేన్ సర్కిల్ వద్ద ఒక యువకుడు హత్యకు గురికాగా వారం తిరగక ముందే అలాంటి సంఘటనే మరొకటి నగరంలో చోటు చేసుకోవడంతో నగర ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.

## మహానాడును విజయవంతం చేద్దాం

శింగనమల, మే 26 (ఆంధ్రజ్యోతి): కడప జిల్లాలో మంగళవారం నుంచి మూడు రోజుల పాటు జరుగనున్న మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని తెలుగుయువత రాష్ట్ర మాజీ కార్యదర్శి మాసూల్ చంద్రమోహన్ పిలుపుచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మంగా చేపట్టే మహానాడు కార్యక్రమాన్ని వైఎస్ జగన్మోహరెడ్డి సొంత జిల్లాలో మొదటి సారిగా ఘనంగా నిర్వహిస్తోందన్నారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు 75 వసంతాలు పూర్తి ,చేసుకున్న నేపథ్యంలో జరుగుతున్న ఈ మహానాడు కార్యక్రమానికి ప్రత్యేక ఉందన్నారు. భవిష్యత్ ప్రణాళికకు వేదిక కాబోతుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలి వెళ్లాలన్నారు.

● చెన్నేకొత్తపల్లి: కడపలో మంగళవారం నుంచి మూడురోజులు పాటు నిర్వహించనున్న మహానాడుకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయ వంతం చేయాలని ఆ పార్టీ మండల కన్వీనర్ ముత్యాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అంకే అమరేంద్ర పిలుపునిచ్చారు. టీడీపీ స్థానిక కార్యాలయంలో సోమవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలోని నాయకులు తరలిరావాలని వారు కోరారు.

# మహిళల భాగస్వామ్యంతోనే అద్భుత ప్రగతి : గవర్నర్



వర్చువల్‌గా స్నాతకోత్సవాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్

రాయచూరు, మే 26(ఆంధ్రజ్యోతి): సాగు రంగంలో మహిళలు కీలక భాగస్వాములుగా ఉన్నారని, వారు వ్యవసాయ విద్యాలయాల్లోను తమ ప్రతిభను చాటడం ద్వార సాగు రంగాన్ని మరింత బలోపేతం చేయాలని గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ కోరారు. అత్యధిక శాతం ప్రజలు సాగు రంగంపైనే ఆధారపడి ఉండడమే గాక వ్యవసాయ ఆధారిత దేశంగా ఉన్న భారతదేశం సాగు రంగంలో సాధించే అద్భుత ఫలితాల వల్లే వికచిత భారత్ లక్ష్యాన్ని చేరుకోగలదన్నారు. నగరంలోని వ్యవసాయ విశ్వ విద్యాలయం 14వ స్నాతకోత్సవాన్ని సోమవారం గవర్నర్ బళ్లారిలోని జిందాల్ ఫ్యాక్టరీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన గవర్నర్ థావర్ చంద్ గెహ్లోట్, ఉత్తర కర్ణాటక ప్రాంతంలో రాయచూరు వ్యవసాయ విశ్వ విద్యాలయం సాధించిన విజయాల పట్ల సంతోషం వ్యక్తం చేశారు. నూతన వంగడాల పరిచయం పరిశోధనల ద్వారా రైతులకు జరుగుతున్న మేలు సాగురంగంలో మెలకువలపై శాస్త్రవేత్తలు, వ్యవసాయ విజ్ఞానులు రైతులకు అందిస్తున్న సూచనలు, సలహాలు ఈ ప్రాంతంలో సాగు రంగాన్ని మరింత బలోపేతం చేశాయన్నారు. కాగా ఈ సారి మొట్ట మొదటి సారిగా వ్యవసాయ రంగంలో విశేష సేవలందించిన రైతు దేవేంద్రప్పకు డాక్టరేట్‌లు ఇవ్వడం ద్వార రైతుల సంక్షేమం పట్ల విశ్వ విద్యాలయానికి ఉన్న నిబద్ధత మరో సారి స్పష్టతమైందన్నారు. కాగా డాక్టరేట్ అందుకున్న రైతు సాగురంగంలో తీసుకోవల్సిన జాగ్రతలు, యాజమాన్య పద్దతుల గురించి సాటి రైతులకు సమగ్రంగా వివరించాలన్నారు. అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న సాగు రంగం అందుబాటులోకి వచ్చిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వాటిని అధిగమించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కాగా వ్యవసాయ పట్టభద్రులుగా డిగ్రీలు అందుకున్న యువకులు రైతులకు అండగా నిలవాలన్నారు. రైతు దేశానికి వెన్నెు ముఖ అన్న నాన్నుడిని నిజం చేశేలా రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు విజ్ఞానవంతులైన యుతి-యువకులు వారికి అన్నివిధాల తోడ్పాటునందించాలన్నారు. వీడియో కాన్ఫెరెన్స్ ద్వార మాట్లాడిన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి చలువరాయ స్వామి, వ్యవసాయ విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులు డిగ్రీలు, పట్టాలు, స్వర్ణపతకాలను సాధించుకున్న గానే తమ బాధ్యత తేలిపోదని అసలైన బాధ్యత ఇక్కడి నుంచే మొదలైందన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. ఆధునికత ఎంత పెరిగినా వ్యవసాయానికి ఆదరణ తగ్గదన్నారు. దేశానికి మూలాధారమైన సాగు రంగాన్ని మరింత అభివృద్ధి చేయడాన్ని ప్రతి విద్యార్థి తన కనీస కర్తవ్యంగా గుర్తించాలన్నారు. తద్వార వ్యక్తిగతంగా తాము సహితం ఉజ్వల భవిషత్తులు అందుకోవాలన్నారు.

### వర్షం రాకతో గవర్నర్, మంత్రి పర్యటన రద్దు

జిల్లా కేంద్రంలోని వ్యవసాయ విశ్వ విద్యాలయం 14వ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు సోమవారం రావల్సిన గవర్నర్ థావర్ చంద్ గెహ్లోట్, వ్యవసాయ శాఖ మంత్రి చలువరాయ స్వామిల పర్యటన అర్ధాంతరకంగా రద్దైంది, వర్షం రాకతో ఒక్కసారిగా వాతావరణంలో నెలకొన్న మార్పుల కారణంగా గవర్నర్, మంత్రి ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌ను అధికారులు అనుమతించలేదని తెలిసింది. బళ్ళారివరకు వచ్చిన గవర్నర్‌మంత్రి అక్కడకార్యక్రమాలు ముగిసిన అనంతరం రాయచూరుకు రావల్సి ఉండగావాతావరణం అనుకూలించక పోవడంతో వారిపర్యటనరద్దైంది. కాగా గవర్నర్, మంత్రి రాయచూరు వ్యవసాయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి వర్చువల్‌గా హాజరుకావడం విశేషం.అక్కడి నుంచే వారి సందేశాన్నియ వర్చువల్‌గా వినిపించారు. పూర్తి భద్రతా ఏర్పాట్లు చేపట్టినా గవర్నర్ పర్యటన రద్దు కావడంతో పోలీసులు పరుగులు పెట్టాల్సి వచ్చింది.



## తుంగభద్ర నీటి మట్టం : 1633 అడుగులు

| | ప్రస్తుతం | గత ఏడాది |
|---|---|---|
| నీటి మట్టం (అడుగులు) | 1589.48 | 1,577.47 |
| ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు) | 3,897 | 0 |
| ఔట్ ఫ్లో (క్యూసెక్కులు) | 2,123 | 12 |
| నీటి నిల్వ (టీఎంసీలు) | 10.60 | 3.36 |

## విద్యుత్ తీగలు పడి.. మేకలు, గేదె మృతి



పశువుల కళేబరాలు

బళ్లారి గాంధీనగర్, మే 26(ఆంధ్రజ్యోతి): విజయనగర జిల్లా పరిధిలో వర్షాల కారణంగా విద్యుత్ తీగలు ఎక్కడ పడితే అక్కడ తెగి పడడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా పరిధిలోని కూడ్లిగి తాలూకా నుంకనహళ్ళి, జరిమలెలో ఆదివారం విద్యుత్ తీగలు తెగిపడిన ప్రమాదంలో నాలుగు మేకలు మృతి చెందగా, ఓగేదె మృత్యువాత పడింది. ఆదివారం మధ్యాహ్నం సమయంలో పాలయ్య అనే వ్యక్తికి చెందిన నాలుగు మేకలపై విపరీతమైన కాలి కారణంగా విద్యుత్ తీగలు తెగి మేకలపై పడడంతో విద్యుత్ షాక్‌కు గురై ఘటనా స్థలంలోనే మృతి చెందాయి. ఈ కారణంగా రూ.40వేల నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయాడు. మేకలు కాస్తున్న పాలయ్య అదృష్ట వశాత్తు ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. తాలూకా పరిధిలోని జరిమలె గ్రామంలో విద్యుత్ తీగలు పడిన కారణంగా గేదె మృతి చెందింది. గ్రామంలో సమీపంలో మేతకు వెళ్ళిన గేదెపై విద్యుత్ తీగలు తెగి పడడంతో విద్యుత్ ఘాతానికి గురై గేదె మృతి చెందింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## రేపు ఇందిరా క్యాంటీన్ ప్రారంభం

కంప్లి, మే 26(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పాత బస్టాండు వద్ద నూతనంగా నిర్మించిన ఇందిరా క్యాంటీన్ 28న బుధవారం ప్రారంభం చేపడుతున్నట్లు పుర సభ అధికారులు తెలిపారు. ఎమ్మెల్యే గణేష్ ఇందిరా ప్రారంభిస్తారని, జిల్లా నియోజక వర్గ నాయకులు అధికారులు పాల్గొటున్నట్లు తెలిపారు.



# జోరందుకున్న సాగు పనులు

● ముందస్తు వర్షాలతో రైతుల్లో హర్షం ● విత్తనాలను సిద్ధం చేస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

బళ్లారి గాంధీనగర్, మే 26(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో ముందస్తు వర్షాలు కురుస్తుండడంతో వ్యవసాయ పనులు జోరందుకున్నాయి. జిల్లాలో వర్షాధారిత భూముల్లో వ్యవసాయ పనులు వేగవంతమయ్యాయని, వర్షాలు కురుస్తుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తుస్తున్న, రైతులకు అవసరమైన విత్తనాలు పంపిణీకి సిద్ధం చేస్తున్నట్లు బళ్లారి జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో ఈ ఏడాది 1,63,753 హెక్టార్ల ప్రాంతంలో విత్తనాల ప్రక్రియ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. వరి 89,000 హెక్టార్లు, మొక్కజొన్న 20వేల హెక్టార్లు, కంది 4,500 హెక్టార్లు, జొన్న 5వేల హెక్టార్లు, శెనగ, 2500 హెక్టార్లు, తృణ ధాన్యాలు రూ 2300 హెక్టార్లు, సూర్యకాంతి వెయ్యి హెక్టార్లు, చెరుకు వెయ్యి హెక్టార్లప్రాంతంలో విత్తన ప్రక్రియ చేయాలని లక్ష్యంగా ఎంచుకున్నారు. వ్యవసాయ శాఖ జిల్లాలోని 13 రైతు సంపర్క కేంద్రాలతో పాటు అదనంగా రెండు కేంద్రాలతో చేరి 15 కేంద్రాల ద్వారా వివిధ పంటలకు అవసరమైన విత్తనాలను సహాయ ధనం క్రింద సబ్సిడీ ధరలో పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో విత్తనాలు, రసాయనిక ఎరువుల అవసరమైన నిలువ చచేసినట్లు, రైతులకు అవసరమైన విత్తనాలు పంపిణీల్లో ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. ఖరీఫ్ సీజన్‌లో 1,08,100 మెట్రిక్ టన్నుల రసాయనిక ఎరువులు డిమాండ్ ఉండగా, ప్రస్తుతం 40,228 మెట్రిక్ టన్నుల రసాయనిక ఎరువులు నిలువ ఉంచినట్లు తెలిపారు. దశల వారీగా రైతుల డిమాండ్‌కు తగ్గట్టుగా రసాయన ఎరువులు సరఫరా చేయనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు వివరించారు. జిల్లాలో ఖరీఫ్‌కు అవసరమైన వివిధ పంటలకు సంబంధించి 11766 క్వింటాళ్ళ విత్తనాలు డిమాండ్ ఉండగా, ప్రస్తుతం 11,800 క్వింటాళ్లు అందుబాటులో ఉంచినట్లు తెలలిపారు. జిల్లాలో వ్యవసయ పరికరాలు వీక్షకుల బృందాన్ని ఏర్పాటు చేసిన విత్తనాలు, ఎరువులు, కీటక నాశక మందులు ధరలు నియంత్రించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువులను అధీకృత డీలర్ల నుంచి విత్తనాలు, ఎరువులు, కీటక నాశక మందులు, వ్యవసాయ పరికరాలు కొనుగోలు చేయాలని అధికారులు తెలిపారు.



భూములను చదును చేస్తున్న రైతులు

## ఉత్సాహంగా తిరంగా యాత్ర



కంప్లి తిరంగా యాత్రలో బీజేపీ నాయకులు

కంప్లి, మే 26(ఆంధ్రజ్యోతి): దేశ రక్షణలో ప్రతిఒక్కరూ సైనికులు కావాలని, బీజేపీ జిల్లా అధ్యక్షుడు అనిల్‌నాయుడు అన్నారు. సోమవారం కంప్లి పట్టణంలో బీజేపీ కార్యకర్తలు, సంఘసంస్థ నేతలు, వివిధ పాఠశాల విద్యార్థులు తిరంగా యాత్రలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉద్భవ గణపతి నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు దేశ జాతీయజెండాతో ఊరేగింపు చేపట్టారు. సండూరు పట్టణంలో ఉత్సాహంగా తిరంగా యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా దివాకర్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశ రక్షణ కోసం ఇలాంటివి లెక్కచేయకుండా ముందడుగు వేసి సింధూరం పాకిస్థాన్ యుద్ధం ప్రారంభించి కాశ్మీర్లో అమరులైన కుటుంబాలకు శాంతి పరిచారన్నారు. అలాగే దేశ సరిహద్దుల్లో సైనికులు దేశ రక్షణకు కల్పిస్తూ తమ ప్రాణాలే లెక్కచేయకుండా దేశాన్ని కాపాడుకుంటూ ఒక నాయకుడిగా నిలిచిపోయి చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోతారని తెలిపారు. కార్యక్రమంలో సీడీ మహదేవ, వీరేష్, బ్రహ్మయ్య, వీఎల్ బాబు, ఎస్ఎం నాగరాజు, ఖాసీమ్ సాబ్, రియాజ్, కుమారస్వామి, నటరాజు, సుదర్శన్‌రెడ్డి, విరుపాక్షి, వీరేష్ పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ భూతాన్ని అంతం చేయాలి

● జడ్పీ సీఈఓ మహమ్మద్ హారీస్



బళ్లారి సిటీ, మే 26(ఆంధ్రజ్యోతి): ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 5న జరుపుకుంటామని, ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ భూతాన్ని అంతం చేయాలనే నినాదంతో జూన్ 5వరకు అన్ని గ్రామపంచాయితీల్లో అవగాహన కల్పించాలని జిల్లావంచాయతీ సీఈఓ మహమ్మద్ హారీస్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్ ప్రాజెక్ట్ యొక్క ఘన వ్యర్థాల నిర్వహణ ప్రయత్నాలలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ ఒక ముఖ్యమైన భాగమన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో కలిగే నష్టాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. గ్రామంలో చెత్తపారవేసే ప్రాంతాలు గుర్తించి శుభ్రపరచడం,మురుగు కాలువలను శుభ్రం చేయడం వాటిలో ప్లాస్టిక్ ఇతర వస్తువులను వేయకూడదని ప్రజలకు అవగాహన కల్పించడం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు, కవర్లను తయారు చేసే విక్రయించే లేదా వినియోగదారులకు అందించే దుకాణాలు, హోటళ్ళు, బేకరీలు ఇతర వాణిజ్య సంస్థల తనిఖీ చేయలన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించడం క్రమబద్దీకరించడం,శాస్త్రీయంగా పారవేడయం ద్వారా ఉపయోగించిన ప్లాస్టిక్ వస్తువులను సరైన రీతిలో పారవేయడాన్ని ప్రోత్సహించడం దీని లక్ష్యం అన్నారు.



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న డీహెచ్ఓ రమేశ్‌బాబు

## 31 వరకు ప్రత్యేక టీకా ప్రచారం: డీహెచ్ఓ

బళ్లారి సిటీ, మే 26(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఈనెల 31వరకు ప్రత్యేక టీకా కార్యక్రమం నిర్వహిస్తున్నామని, బాల్యంలో వచ్చే 12 ప్రాణాంతక వ్యాధులను నివారించడానికి పిల్లల వయస్సును బట్టి టీకాలు వేయించుకోవాలని జిల్లా ఆరోగ్య కుటుంబ సంక్షేమ అధికారి డాక్టర్ రమేశ్‌బాబు పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని శేషావలి దర్గా ప్రాంతంలోని అంగన్‌వాడి కేంద్రంలో ప్రత్యేక టీకా ప్రచారాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ.. బిడ్డపుట్టిన తర్వాత అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు మొదటి రోజునే క్షయవ్యాధిని నివారించడానికి బీసీజీ ,పోలియోను నివారించడానికి పోలియో చుక్కలు, కామెర్లును నివారించడానికి హెపటైటిస్, నవజాత శిశువు శరీరంలో అంతర్గత రక్తస్రావం నివారించడానికి విటమిన్ కే ఇంజక్షన్ల వేస్తున్నారన్నారు. తర్వాత వయస్సును బట్టి టీకా వేస్తారని, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో టీకా ఉచితంగా వేస్తారన్నారు. జిల్లాఆర్‌సీహెచ్ అధికారి హనుమంతప్ప మాట్లాడుతూ టీకాల గురించి ప్రజల అభిప్రాయాలు, భావాలను సేకరించడం ద్వారా అపోహల గురించి అవగాహన కల్పిస్తున్నామన్నారు. అపోహలతో టీకాలకు దూరంగా ఉండరాదన్నారు. ఈసందర్భంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ బళ్లారి జోనల్ ప్రతినిధి ఆర్ఎస్ శ్రీధర్, జిల్లా ఆరోగ్య విద్య అధికారి ఈశ్వర్ దాసప్పనవర్, పీల్డ్‌వాక్సినేషన్ సూపర్‌వైజర్ కోటేశ్వరావు, ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ అధికారి రాజేశ్వరి, ఆశా కార్యకర్త తాయమ్మ, అంగన్‌వాడీ కార్యకర్త పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## నగర సమస్యలను పరిష్కరించాలి

● బళ్లారి పౌర పోరాట కమిటీ నిరసన



నిరసనలో బళ్లారి పౌరుల పోరాట కమిటీ సభ్యులు

బళ్లారి సిటీ, మే 26(ఆంధ్రజ్యోతి): నగరంలో సమస్యలు పరిష్కరించాలని బళ్లారి పౌర పోరాట కమిటీ ఆందోళన చేపపట్టింది. సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు నిరసనలో వారు మాట్లాడుతూ.. నగరంలో పలు సమస్యలు ఏళ్ల తరబడి పేరుకుపోయాయన్నారు. రోడ్లపై గుంతలు, అంతర్గత మురుగు కాలువలు, వీధికుక్కల బెడద, కలుషిత నీటి సరఫరా వంటి అనేక ప్రాథమిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈసందర్భగా సోమశేఖర్‌గౌడ మాట్లాడుతూ.. నగరంలో అనేక ప్రాంతాల్లో అభివృద్ధి పనులు నెమ్మదిగా జరుగుతున్నాయన్నారు. రూ.కోట్లాది రూపాయన ప్రజాధనం వృథా అవుతోందన్నారు. తాగునీటి పైపుల్లో కలుషిత నీరు కలుస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. శిథిలావస్థలో ఉన్న అంతర్గత రోడ్ల నిర్మాణం, వర్షపు నీరు సజావుగా ప్రవహించేలా రోడ్ల పక్కన వెడల్పు చేయడం, పనులను నిర్దీత వ్యవదిలోపు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా శాంత, గోవింద, విద్య, సురేశ్, ప్రమోద్, నాగరత్న తదితరులున్నారు.

## ఔషధి కేంద్రాలు కొనసాగించాలని వినతి



ఏడీసీ జుబేర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతుసంఘం సభ్యులు

బళ్లారి సిటీ, మే 26(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న 182 ప్రధాన మంత్రి జన ఔషధి కేంద్రాలను ఆసుపత్రి ప్రాంగణం నుండి తొలగించవద్దని కన్నడ నాడు రైతు సంఘం ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసింది. సంఘం అధ్యక్షుడు మెనసిన ఈశ్వరప్ప ఆయన మద్దతు దారులు సోమవారం జిల్లా కార్యాలయ పాంగణంలో నిరసన చేపట్టారు. ఈసందర్భంగా ఈశ్వరప్ప మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా మందులు అందిస్తున్నప్పుడు ఈకేంద్రాల అవసరం లేదని వైద్య విద్య మంత్రి శరణ్ ప్రకాష్ పాటిల ,ఆరోగ్య మంత్రి దినేష్ గుండూరావు అన్నారు. దీంతో పేదలకు ఎంతో ఇబ్బందికరమన్నారు. ఆసుపత్రుల్లో అన్ని మందులు ఉచితంగా లభించవని, ఔషధి కేంద్రాలతోనే అందరకీ న్యాయం జరుగుతుందన్నారు. ఈసందర్భగా కన్నడ నాడు రైతు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## డెంగీ నివారణపై అవగాహన

విజయనగరం (హోస్పేట), మే 26(ఆంధ్రజ్యోతి): డెంగ్యూకు టీకా, యాంటీ వైరల్ చికిత్స లేదు. నివారణకు మాకు ఉన్న ఉత్తమ ఎంపిక అని చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నోంగ్‌జోయ్ మహమ్మద్ అక్రమ్ అలీషా అన్నారు. సోమవారం జిల్లా యంత్రాంగం, జిల్లా పంచాయతీ, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖల సహకారంతో నిర్వహించిన జాతీయ డెంగ్యూ దినోత్సవ కార్యక్రమాన్ని సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల ప్రయత్నాలతో మాత్రమే వ్యాధి, ఇన్ఫెక్షన్, అనారోగ్యాన్ని నివారించడం అసాధ్యమన్నారు. ప్రజల సహకారం ముందు జాగ్రత్త చర్యలు పాటించడం ద్వారా మాత్రమే ఇది సాధ్యమవుతుంది. డెంగ్యూ ఇన్ఫెక్షన్ అనేది ఏడిస్ దోమలు పగటిపూట కుట్టడం వల్ల కలిగే వైరల్ వ్యాధి, కావున బావులలో నీరు పేరుకుపోకుండా నిరోధించడానికి నిర్దీత ఉపయోగాలకు నీటిని మళ్లించడానికి ప్రజలు పర్యవేక్షించి భద్రతాచర్యలు తీసుకోవాలి. అప్పుడే డెంగ్యూ నియంత్రణలో వుంటుందని అన్నారు. జిల్లా ఆరోగ్య అధికారి శంకర్ నాయక్ మాట్లాడుతూ గత యేడాది 314 డెంగీ కేసులు నమోదయ్యాయనీ, ఎలాంటి ఎటువంటి ప్రాణనష్టం జరగలేదన్నారు.



అవగాహన పోస్టర్లను విడుదల చేస్తున్న అధికారులు

# హోసూరు జోన్

## గంజాయి స్వాధీనం.. ఇద్దరి అరెస్టు



పోలీసుల అదుపులో నిందితులు

హోసూరు, మే 26(ఆంధ్రజ్యోతి): మత్తిగిరిలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను ప్రొహిబిషన్ పోలీసులు అరెస్టు చేశారు. హోసూరు ప్రొహిబిషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ మంజుళకు అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించారు. మత్తిగిరి పరిధిలోని కప్పక్కల్ ప్రాంతంలో ఇద్దరు అనుమానాస్పద వ్యక్తులను అదుపులోకి తీసుకోగా 2 కిలోల గంజాయిని గుర్తించారు. ఫ్యాక్టరీ కార్మికులు ఒరిశ్శాకు చెందిన రవీంద్రనాథ్ సాహం (25), శరవణ్‌కుమార్ (29) గా గుర్తించారు. కర్ణాటక సరిహద్దులోని అత్తిబెలె నుంచి గంజాయి కొనుగోలు చేసి విక్రయిస్తున్నట్టు గుర్తించామన్నారు.

### పార్టీలో డ్రగ్స్ స్వాధీనం.. ముగ్గురి అరెస్టు

హోసూరు క్రైం, మే 26(ఆంధ్రజ్యోతి): సమీపంలోని కొబ్బరితోటలో రాత్రిపూట జరిగిన పార్టీకి డ్రగ్స్ సరఫరా చేసిన ముగ్గురు వ్యక్తులు పోలీసులు అరెస్టు చేశారు. 24న సరిహద్దులోని కాకనూరు చెక్‌పోస్ట్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా కర్ణాటక నుంచి తమిళనాడులోకి ప్రవేశించిన కారును ఆపారు. కారు ఆపకుండా ముందుకెళ్లిపోయింది. దీంతో పోలీసులు కారును వెంబడించారు. ఒక కొబ్బరితోటలోకి కారు దూసుకెళ్లింది. అక్కడ డీజే సౌండ్ పార్టీ జరుగుతోంది. మద్యంమత్తులో అర్ధనగ్న దుస్తులలో తిరుగుతున్న మహిళలు ఇతర రాష్ట్రాలకు చెందినవారు పెద్దసంఖ్యలు ఉన్నారు. పోలీసులువారిని చుట్టుముట్టి నృత్యం చేస్తున్న యువకులను యువతులను అదుపులోకి తీసుకుని విచారించి, ఆపై హెచ్చరించి పంపేశారు. సోదాల వేళ ఖరీదైన మద్యంతోపాటు గంజాయి, మాదకద్రవ్యాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. కారులో పారిపోయిన వ్యక్తిని బెంగళూరుకు చెందిన బాలాజి (36), బీహార్‌కు చెందిన రజనీశ్‌కుమార్ (42), గోవాకు చెందిన ఇగ్నేషియస్ లారెన్స్(43)గా గుర్తించారు. బెంగళూరు కోరమంగలకు చెందిన బాలాజి అనే వ్యక్తి 4 ఎకరాల తోటను లీజుకు తీసుకున్నాడు. గోవాకు చెందిన ఇగ్నేషియస్ లారెన్స్ మరో వ్యక్తి ఇక్కడ ఫాంహౌస్ ఏర్పాటు చేసి పార్టీలు నిర్వహించేవారని తెలుస్తోంది.

### ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఏర్పాటు

హోసూరు, మే 26(ఆంధ్రజ్యోతి): కృష్ణగిరి పశ్చిమజిల్లా ఫోటోగ్రాఫర్స్, వీడియోగ్రాఫర్స్ సంఘం నూతనంగా ఏర్పాటైంది తిరువవానీసింగ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు చేపట్టారు. సంఘం గౌరవఅధ్యక్షుడిగా తిరుకార్కుకిల్, జిల్లా నాయకుడు ప్రభాకర్, సెక్రటరీ లింగోజీరావ్, సభ్యులు మాటేశ్, నిర్వాహకుడు మునిరాజ్, రవివర్మ, ఉదయకుమార్ తదితరులు నూతన పదాధికారులుగా బాధ్యతలు చేపట్టారు. హోసూరు, తళి, డెంకణీకోట, అంచెట్టి, శూలగిరి, వేపనహళ్ళి ప్రాంతాలకు చెందిన 200మంది సభ్యులు పాల్గొన్నారు.



నూతన కార్యవర్గ సభ్యులు

## అభివృద్ధికి అన్ని పార్టీలు సహకరించాలి: ఎమ్మెల్యే



రామసాగరంలో రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే గణేష్

కంప్లి, మే 26(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనుల్లో పార్టీలకతీతంగా పాల్గొనాలని ఎమ్మెల్యే గణేష్ పిలుపునిచ్చారు. సోమవారం హర్లల్లి తండాలో ప్రభుత్వ పాఠశాలలో రెండు గదులకు ఆయన భూమి పూజ చేశారు. రామసాగరం, కణివి తిమ్మలాపురం రోడ్డు అభివృద్ధి పనులకు భూమి పూజ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులలో నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. పల్లెల్లో గ్రూపు రాజకీయాలకు తావివ్వరాదన్నారు. ప్రభుత్వం ఇచ్చే పథకాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలు తమకు ఇచ్చిన బాధ్యతను మరువకుండా నియోజక వర్గంలో కంప్లి, కురుగోడు రెండు తాలుకాల అభివృద్ధి పనులు చేపడుతూనే ఉన్నామన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలైంది ఐదు పథకాలు పేద ప్రజల కోసం తమ నాయకుడు సిద్దరామయ్య పథకాలను కల్పించాలన్నారు. గ్రామ ప్రముఖులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రత్యేక చేపల మార్కెట్ ఏర్పాటు చేయాలి

కంప్లి, మే 26(ఆంధ్రజ్యోతి): కంప్లి పట్టణంలో ప్రత్యేక చేపల మార్కెట్ ఏర్పాటు చేయాలని మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్ కోరారు. మార్కెట్ లేకపోవడంతో నది ఒడ్డున రోడ్డు పక్కనే అమ్మకాలు చేపడుతున్నారు. ఎటు నుంచి ఏ ప్రమాదం జరుగుతుందోనని మత్స్యకారులు భయభ్రాంతులవుతున్నారు. రోజుగు గడుస్తున్నాయి. సంవత్సరాలు గడుస్తున్నాయి కానీ ఇంతవరకు ప్రజాప్రతినిధులు మత్స్యకారులపై దృష్టి సాధించలేదని ఆవేదన వ్యక్తపరిచారు. ఎన్నోసార్లు స్థానిక ఎమ్మెల్యేను ఎన్ని సార్లు కోరినా పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.



రోడ్డు పక్కనే అమ్ముతున్న చేపలు

## కళాశాల నిర్మాణానికి స్థల పరిశీలన

సిరుగుప్ప, మే 26(ఆంధ్రజ్యోతి): ఐటీఐ ప్రభుత్వ కళాశాల ఏర్పాటుకు ఎమ్మెల్యే బీఎం నాగరాజు సోమవారం స్థలం పరిశీలించారు. సిరుగుప్ప తాలుకాలో హళేకోట గ్రామ పరిధిలో 49 సర్వే నెంబర్ స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఐటీఐ విద్యార్థులకు ఇంతవరకు ప్రభుత్వ కళాశాల లేకపోవడంతో ఉత్తమ కళాశాల నిర్మించేందుకు ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైన నేపథ్యంలో త్వరలో కళాశాల నిర్మిస్తామన్నారు. పీడబ్ల్యూడీ ఏఈఈ చందనగౌడ, కాంగ్రెస్ పార్టీ తాలూకా అధ్యక్షుడు కరిబసప్ప, కౌన్సిలర్ గణేష్, ఇంజనీర్లు పాల్గొన్నారు.



స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

### యోగాపై అవగాహన అవసరం

నల్లచెరువు (కదిరి), మే 26(ఆంధ్రజ్యోతి): యోగాపై ప్రతి ఒక్కరూ పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవాలని తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ రఘునాథ్‌గుప్త తెలిపారు. సోమవారం నల్లచెరువులోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో యోగాపై అవగాహన కల్పించారు. శిక్షణ ఇచ్చారు. ఇందులో టీడీపీ యువత అధ్యక్షుడు గుప్త ప్రసాద్, నాయకులు బేకరీ నాగరాజు నాయుడు, సతీష్‌నాయుడు, దేవేంద్రగౌడ్, భరత్ పాల్గొన్నారు.

### అంగన్‌వాడీ భవనాలకు మరమ్మతులు చేపట్టాలి

బళ్లారి రూరల్, మే 26 (ఆంధ్రజ్యోతి): నగరంలో శిథిలావస్థలో ఉన్న అంగన్‌వాడీ భవనాలకు మరమ్మతులు చేపట్టాలని మానవహక్కుల సంఘం రాజ్యాధ్యక్షుడు డాక్టర్ ఉరుకుందరెడ్డి కోరారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఆయన వినతిపత్రం అందజేశారు. గతంలో ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి భూమిపూజ చేసినా నిర్మాణం ప్రారంభించలేదన్నారు. భవనాలను అభివృద్ధి చేయకపోతే కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.



వినతిపత్రం అందజేస్తున్న ఉరుకుందరెడ్డి

### కేసెట్ ఫలితాల్లో జ్ఞానామృత విద్యార్థుల ప్రతిభ

బళ్లారి సిటీ, మే 26(ఆంధ్రజ్యోతి): ఈఏడాది జరిగిన కేసెట్ పరీక్షఫలితాల్లో బళ్లారి నగరానికి చెందిన జ్ఞానామృత కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల చైర్మన్ ఎం.జీ.గౌడ తెలిపారు. 2025 కేసెట్ పరీక్షా ఫలితాలలో కళాశాలకు చెందిన పృథ్విసేన్ ఇంజనీరింగ్ విభాగంలో స్టేట్ 934ర్యాంకు సాధించారు. అలాగే జేఈఈలో కూడా 91వ పర్సెంటేజ్ సాధించి కళాశాలకు వన్నెతెచ్చారు. బిఎన్‌వైఎస్‌లో 1332వ ర్యాంకు, వెటరినరీలో 1915వర్యాంకు. బిఎస్సీ నర్సింగ్‌లో 1925వర్యాంకు ఏజీఆర్‌లో 2396 ర్యాంకు సాధించారు. అలాగే కేసెట్‌లో 5000 లోపు 17మంది విద్యార్థులు, 10000లోపు 21మంది విద్యార్థులు, 15000 లోపు 41మంది ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం సిబ్బంది అభినందించింది.



పృథ్వీసేన్

### విద్యార్థులు వేసవి సెలవులు వృథా చేయరాదు..

సిరుగుప్ప, మే 26(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు వేసవికాలంలో క్రమశిక్షణతో మెలగాలని, సెలవులు వృథా చేయరాదని ముఖ్య ఉపాధ్యాయులు ధర్మన్న తెలిపారు. సోమవారం సిరుగుప్ప పట్టణంలో సాధన కోచింగ్ శిబిర ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు రెండు నెలలపాటు జెనరల్ నాలెడ్జ్, బోధన క్లాసులు కిత్తూరు రాణి చెన్నప్ప, మొరార్జీ దేశాయ్ పాఠశాలకు సౌలభ్యం కోసం ప్రత్యేక పరీక్షలకు సిద్ధత చేసినందుకు ఈ సాధన కోచింగ్ క్లాసులు ఉపయోగపడతాయని తెలిపారు. ఇవేకాక ఉన్నత విద్యాభ్యాసానికి కూడా ప్రత్యేక క్లాసులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.